4766

సంపాదకుడు: శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి　　　　　సంవత్సరం చందా ౨-౦-౦

ప్రబుద్ధాంధ్ర

సంపుటం ౮ }　　　　రాజమండ్రి ౩౦ ఏప్రిల్ ౧౯౩౮　　　　{ ౮ వ సంచిక

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి చిన్నకథలు

మకరధ్వజము

షడ్గుణబలిజారితము, మూడువంటలు చేసినది

ఆరోగ్యవంతులకు ఏవ్యాధినీ అంకురించనీయదు. తల నరయుట, శరీరము ముడుతలు పడుట కలుగనీయదు. వయస్సు ముదిరినా ముదిమిని కనబడనీయదు.

శుక్రనష్టము కట్టును. నిశ్శక్త, తాపము, నీరసము, ధ్వజభంగము, ప్రమేహములు పోగొట్టును. క్షయ, ఉబ్బసము, అతిమూత్రమధుమూత్రములు, పాండువు, ఉబ్బు, గుండెదడ, పోగొట్టును. రక్తపుష్టి, వీర్యవృద్ధి, శరీరమునకు పుష్టి, బిగి, కాంతి, వర్చస్సు, నరములకు బింకము కలిగించును. సమస్తజ్వరములను తగ్గించును. ఆకలి పుట్టించును. జీర్ణశక్తి కలిగించును. స్త్రీలకును చాల మంచిది.

ఏకకాలమున అనేకరోగములను నిర్మూలించుటకు ఇంతకంటె మరియొకటిలేదు. తులం 12—0—0

గంధర్వ ఫార్మసీ, ఇన్నీసుపేట—రాజమండ్రి

మలయచందనము

సెగరోగమునకు పేరుపొందిన ఔషధము

పోటీలలో నెగ్గినది. నకళ్ళను చూచి మోసపోకుడు

ఈ క్రూరవ్యాధివలన బాధపడువారికి మా మలయచందనము నాలుగువందల యేండ్లనుండి గురుపరంపరగా వాడబడుచున్నది. ఇది సంస్థానములయందును రాజకుటుంబములయందును వాడుటకు కనిపెట్టబడినది. కావుననే పథ్యములేదు. పిచికారితో పనిలేదు. సెగరోగము తగిలినట్లు, మందు పుచ్చుకొనుచున్నట్లు యొవరికీ తెలియగూడదంటే మా మలయచందన మొకటే అందుకు తగినది. నకళ్లు బయలుదేరుచున్నవి. పరిశీలించకుండ ఏ యౌషధమును పుచ్చుకోవద్దు. గంధర్వ ఫార్మసీవారి మలయచందనమే కావలె నని కోరుడు. అనేక వైద్యులు సొంతమందులను విడిచి దీనిని వాడి విజయము, బహుమతులు పొందుచున్నారు. మూడుపూటలలో గుణమిచ్చును. ఎరుపు, తెలుపు, పచ్చసెగలకు ఇది రామబాణము. రస విష గంధకములు చేరని మూలికాయోగము. ఇక్కడకు అక్కడకు పరుగెత్తక నేడే మాకు వ్రాయుడు.

డబ్బీ ౧—౮—౦ దీని అనుపానము చందనతైలము సీస్సా 3—౦—౦ రెండును ఖర్చులతో ౬—౦—౦

గంధర్వఫార్మసీ ఇన్నీస్‌పేట, రాజమండ్రి

మార్కెట్టులో కల్లోలం పుట్టించే మా రకపు రేటు

ఇలాంటిది ఇంతవరకూ రాలేదు.

ఇప్పుడే వచ్చింది. జూలై ఆఖరుదాకానే వుంటుంది.

దీని సంగతి యేమిటంటే ?

1	రక్షాబంధనం	నవల	362	పేజీలు	వెల	1–8–0
2	శ్మశానవాటిక	నవల	217	పేజీలు	,,	1–0–0
3	వారకాంత	నాటకం	96	పేజీలు	,,	0–12–0

ఇవి శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి గ్రంథాలు

3–4–0 వెలగల ఈ మూడుగ్రంథాలూ జూలై ఆఖరు దాకా 1–0–0 కు మాత్రమే యిస్తాము. పోస్టు ఖర్చులు 0–9–0.

అయితే వీ. పీ. లు చెయ్యము.

ఈ 1–9–0 ముందే పంపాలి.

ఇంకో విశేషం యేమిటంటే ? ఈ విడుదల అమ్మకంలో

ఐదుబహుమతులు

ఉన్నవి

26, 51, 76, 101, 126 నంబర్లకు వరుసగా 1-0-0, 2-0-0, 3-0-0, 4-0-0, 5-0-0 బహుమతీగా పంపిస్తాము.

ఆర్డర్ల వరస తేల్చే విధానం

ఆర్డర్లు మాకు చేరడం ప్రధానం కాదు. ఆర్డరిచ్చేవారు తమ ఆర్డరు, ఏ తేదీని, ఎన్నిగంటల, ఎన్నినిమిషాలకు ఇస్తున్నారో తమ జాబులో స్పష్టంగా రాయాలి.

జూలై ఆఖరున ఇద్దరు ఘరానా మనుష్యులచేత ఆర్డర్ల వరస కట్టించి బహుమతులు పంపుతాము.

ఇంకా వివరాలు కావలసి వుంటే రిప్లయికార్డు రాయండి.

ఆలస్యం చెయ్యకండి

కలాభివర్ధనీపరిషత్తు—మెయిన్‌రోడ్డు, రాజమండ్రి

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి చిన్నకథలు

ఇవి యిప్పుడు విడివిడిగా అమ్మబడుతున్నవి
వెల 100 పేజీలకు 0-1-0 రేటున వుంటుంది
తక్కువ వెల 0-1-0 ఎక్కువ వెల 0-4-0

తయారైనవి

1. గూడుమారిన కొత్తకాపురం వెల 0-2-0
2. కలంపోటు వెల 0-2-6
3. తల్లిప్రాణం వెల 0-2-6

అచ్చులో వున్నవి

1 ఇల్లుపట్టిన వెధవాడుము
2 మార్గదర్శి

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి చిన్నకథలు
కళాభివర్ధనీ పరిషత్తు— రాజమండ్రి

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి చిన్నకథలు

ఇవి యీక్రింది స్థలాలలో, యీ క్రింది కంపెనీలలో దొరుకుతవి. లేకపోతే మాకు తెలియచెయ్యండి.

1. మద్రాసు

1. వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండు సన్సు
2. వేంకటరామా అండు కో

2. నెల్లూరు

నాథన్ మూర్తి కంపెనీ

3. తెనాలి

1. సామల సీతారామయ్యగారు
2. వేంకటరామా అండు కో

4. బెజవాడ

1. వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండు సన్సు
2. వేంకటరామా అండు కో

5. సికింద్రాబాదు

1. వేంకటరామా అండు కో

6. ఏలూరు

1. వేంకటరామా అండు కో

7. పాలకొల్లు

1. వేంకటరామా అండు కో

8. రాజమండ్రి

1. కళాభివర్ధనీ పరిషత్తు
2. వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండు సన్సు
3. వేంకటరామా అండు కో
4. రెడ్డి బ్రదర్సు
5. ఆర్యపుస్తకాలయం

9. విశాఖపట్నం

1. వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండు సన్సు

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి చిన్నకథలు
పబ్లిషర్సు—కళాభివర్ధనీ పరిషత్తు
మెయిన్‌రోడ్డు—రాజమండ్రి



సంపుటము ౮] రాజమహేంద్రవరము ౩౦ ఏప్రిల్ ౧౯౩౮ [౮ వ సంచిక

మన పంతులుగారు

ఆంధ్రపత్రిక ఆగిపోలేదు. ఆగిన్నీ పోదు.

భారతి నిలిచిపోలేదు. నిలిచిన్నీ పోదు.

ఆంధ్రగ్రంథమాల తెగిపోలేదు. తెగిన్నీ పోదు.

ఇన్నింటినీ ప్రారంభించి, వీటికి సుస్థిరవసతులు సమకూర్చి [illegible] వొక్క మన నాగేశ్వరరావుపంతులుగారు మాత్రం వెళ్లిపోయారు.

మరి రారు.

రా — రు.

కాని, భూమిమీద, ఆకాశాన, దిక్కుల, విదిక్కుల—ఎటు చూసినా పంతులుగారే. ఎక్కడ చూసినా పంతులుగారే. ఎంత చూసినా పంతులుగారే.

* * * *

[illegible]మూ, [illegible]మూ, ఆయన [illegible] ధి [illegible] వున్న [illegible] కాలమూ ఆ తేజో మండలానికి సార్వత్రికస్థానం యేర్పడ్డది; కాని [illegible]స్థానం సా[illegible]ం కాలేదు.

అయితే: పంతులుగారి వ్యక్తిత్వం సర్వాత్మనా నిశ్చలం కావడంవల్ల—అంతేకాక వారు కారణజన్ములు కావడంవల్ల, విశాలదిగాదర్శాలమీది అవకుంఠనాలను యెగరగొట్టేసి, వారి మహోజ్జ్వలమూర్తి, ఆ ఆదర్శాలలో ప్రతిఫలిస్తూ వుండినది.



ఇప్పుడు—ఇవాళ, దేశకాలపరిచ్ఛిన్నమైన అవుపాధి నశించగా, అనిత్యబుద్ధముక్తాత్మ ఆ ఆదర్శాలలో దివ్యరూపంతో అంకితం అయిపోయింది.

వాటిలో, అది, శాశ్వతబ్రహ్మకల్పంగా స్థిరపడిపోయింది.

అంచేతనే, వెళ్లిపోయారు అన్న మాట వొక్కటే పుట్టింది

కాని, ఎటుచూసినా, ఎక్కడ చూసినా, ఎంత చూసినా [illegible] కనపడుతూనే వున్నారు.

[illegible] ఎప్పుడున్నూ కనపడుతూనే వుంటారు.

* * *

కనపడుతూనే వుంటారు. నిజమే. [illegible] యేమిటి?

నిజానికి, [illegible] గాని వారి [illegible]. ఏ [illegible] గాని [illegible]. [illegible], [illegible] వారో, [illegible], [illegible] గడిచిందో, [illegible], ఎంతో [illegible] కొన్ని.

కాని, పంతులుగారి పేరు మాత్రం దేశం [illegible]—అన్ని జిల్లాలలోనూ, అన్ని తాలూకాలలోనూ, అన్ని [illegible]మాలలోనూ—చిరకాలం [illegible] తెలుసు.

అబాలగోపాలమూ తెలుసు.

శ్రీరాముణ్ణి తలచుకోనివారున్నారా? శ్రీకృష్ణుణ్ణి స్మరించుకోనివారున్నారా? వారి చరిత్రలు చదివే—బోధపరచుకునే—ప్రజలు వారిని స్మరిస్తున్నారా?

అలాంటిదే పంతులుగారి విషయమున్నూ.

వారెవరి తాలూకు? మన తాలూకే. వారు మన నాగేశ్వరరావుపంతులుగారే. మన పంతులుగారే.

మన ఆంధ్రులలో యెవరి మట్టుకు వారికే వారు "మన పంతులుగారు"

తెనుగుదేశంలో—తెనుగుజాతిలో, ఇలాగ ప్రతీ మనిషి హృదయంలోనూ "మను" కొగం పుట్టించుకోగలిగినవారు నాగేశ్వరరావుపంతులుగారు తప్ప, యిదివరకి మరొకరు పుట్టివుండలేదు. ఇదివ రెక్కడా కనపడరు. ఇక ముందున్నూ వుండబోరు.

* * * *

ఆంధ్రజాతీయతను మళ్లీ నిర్మించడానికి పునఃప్రయత్నాలు ప్రారంభమైన యీకాలంలో—కాదు కాదు, పునఃప్రారంభాలు సాగించడం కోసం—మనలో ముగ్గురు మహాపురుషు లవతరించారు.

వారిలో నొకరు కందుకూరి వీరేశలింగం పంతులుగారు. రెండోవారు గిడుగు రామమూర్తి పంతులుగారు. మూడోవారు మన కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారు.

ఈముగ్గురూ మన ఆంధ్రులకు యుగపురుషులు.

వీరేశలింగం పంతులుగారు, సంఘశకటాన్ని గతుకుల పుంతలోనుంచి తారురోడ్డుమీదికి మళ్లించారు.

రామమూర్తి పంతులుగారు నవ్యసాహిత్యనిర్మాతలకు ముద్దమాటలు పోగొట్టారు.

నాగేశ్వరరావు పంతులుగారు, ఆరెండు వుద్యమాలవల్లనూ కలిగిన సంచలనం పునాదిగా చేసుకుని, నూత్న పద్ధతులతో, నవీనసాధనసామగ్రితో జాతీయసౌధనిర్మాణం ప్రారంభించారు.

ఈముగ్గురూ మనకు యుగపురుషు లని చెప్పాను. అంటే వారు కారణజన్ములు. ఆంధ్రదేశంలో వారే చెయ్యవలసిన పనులు కొన్ని వుండినవి. అవి మరొకరివల్ల కావు. మరెవరివల్లనూ కాలేదు కూడానూ.

మనలో యిక ముందున్ను గొప్పగొప్పవా రెందరో బయలుదేరతారు. సందేహం లేదు. ఇప్పుడూ కొందరున్నారు. నిజమే. అయితే, యీముగ్గురినీ పోలినవారు యిక అవతరించరు. అవతరించవలసిన అవసరమున్నూ లేదు. ఏమంటే? పునాదు లన్నీ వీరే వేసేశారు. ప్రారంభా లన్నీ వీరే చేసేశారు. ఇక అభివృద్ధి కనపరచడమే గాని—మెరుగులు దిద్దడమే గాని తరవాతివారికి మరేమీ పనులు లేవు.

అంటే! యుగయుగాంతరాలు గడిచినా జాతికి జాతి అంతా ఈముగ్గురి అడుగుజాడల్లో నే నడుస్తుంది.

* * * *

జాతీయపునర్నిర్మాణానికి పంతులుగారు వేసిన పునాదులను కంటే, ప్రజలు, వారి యీవినే యెక్కువగా గుర్తించినట్టున్నది. దానికే ప్రాధాన్యం యిస్తున్నట్టున్ను కనపడుతున్నది.

ప్రపంచప్రవృత్తిని బట్టి చూస్తే యిది ధర్మంగానే వున్నది.

నిజంగా, మన పంతులుగారు చేసిన దానధర్మాలు, మనలో యే సంపన్నుడు చెయ్యగలుగుతున్నాడూ? ఏజమీందా రయినా చెయ్యగలుగుతున్నాడూ?

ప్రతిష్ఠాపనలకూ, తన్నిర్మాతలకూ, వుద్యమాలకూ, తన్నిర్వాహకులకూ, కవులకూ, పండితులకూ, గాయకులకూ, శిల్పులకూ—అర్థులకూ నొక్కొక్కమాటు—ఏకమొత్తంగా వేలకు వే లిచ్చినవారు మనలో మరికొంద రున్నారు. సత్యమే.

అయితే, వారిని సమీపించగలిగిన అర్థు లెందరూ? అసందర్శించగలిగినవారిలో కూడా సత్కారం పొందగలిగినవా రెందరూ?

పోనీ, మన పంతులుగారి దర్శనభాగ్యం పొందలేకపోయిన అర్థి యెవడూ! తిరస్కృతు డయిపోయిన అర్థిన్ని యెవడూ!

ఋణమో, కిణమో ఏధర్మకార్యంలో మన పంతులుగారి డబ్బు కలవకుండా వున్న దీ?

మన పంతులుగారు నిరుపేదల కిచ్చారు. ధనికులకున్నూ యిచ్చారు. విద్వాంసుల కిచ్చారు. అంతువారీలకూ యిచ్చారు. సనాతన ధర్మవాదుల కిచ్చారు. సంస్కారపరాయణులకున్నూ యిచ్చారు. బ్రాహ్మణుల కిచ్చారు. బ్రాహ్మణేతరులకున్నూ ఇచ్చారు. బ్రాహ్మణద్వేషులకు కూడా యిచ్చారు. హైందవేతరుల కిచ్చారు. హైందవద్వేషులకే యిచ్చారు.

"ఇత నెవరు? ఇతని ప్రవృత్తి యేమిటి? మన మిస్తే యీన ద్యేం చేస్తాడు? మన అభ్యుదయానికీ, మన కీర్తిప్రతిష్ఠలకూ యిత డేమయినా వుపకరిస్తాడా?" ఇలాంటి ఆలోచనే లేకపోయింది వారికి.

వా రెవరినీ యాచించి యెరగరు. యాచన హాలాహలం కంటే తీక్ష్ణమైన దని—అప్రియమైన దని వారికి తెలుసు. ఒక మనిషి ఎలాంటి—ఎంతటి యిబ్బందీ కలక్కపోతే సాటివాడి యెదట వంగి, దీనవదనుడై "దేహి" అంటూ చెయ్యి చాపగలుగుతాడూ? ఇదీ పంతులుగారు చూసినది. కనకనే అడిగినవారి కందరికీ వారు డబ్బిచ్చారు.

అడగనివారికిన్నీ వారు చాలామంది కిచ్చారు.

ఇవ్వడమే వారు తమ విధి అనుకున్నారు. ఇచ్చారు. ఇవ్వగలిగారు. ఇచ్చి మరిచిన్ని పోయారు.

* * * *

ఇలాగ, మన పంతులుగారు, ఎవ్వరికీ యివ్వకుండా వుంటే—ఇచ్చినా యేకొందరికో మాత్రమో యిచ్చివుంటే—అకొందరి కయినా అడిగినంతా కాక కొంతకొంతే యిచ్చి వుంటే, కల్పవృక్షం కాసిన అమృతాంజనం, వారిని కుబేరుణ్ణి చేసి వుండును.

మన పంతులుగారు కోట్లకు పడగ లెత్తి వుందురు.

మనలో నొక్క కోటీశ్వరు డయినా బయలుదేరి వుండును.

సుమారు ఇరవై జిల్లాల భూఖండానికి—రత్నగర్భకు యీజమాన్యం వహిస్తూ వున్న ౨౬౪ లక్షల జనసంఖ్య గల ఆంధ్రజాతికి, నొక్కగా నొక్క కోటీశ్వరు డయినా వుండి పరపతికి లోటు లేకపోయి వుండును.

అయితే, కోటీశ్వరుడా నాగేశ్వరరావుగారా జాతికి భూషణం?

కోటీశ్వరుడు, ఇంకా డబ్బు సంపాదించవచ్చు, దాసదాసీసహస్రాలు సంపాదించవచ్చు. జమీందారీలు—చివరికి రాజ్యాలే సం

పాదించవచ్చు; కాని యే కోటీశ్వరుడు, మన పంతులుగారి హృదయం వంటి హృదయం సంపాదించగలడూ!

కోటీశ్వరులు లేకపోయినా, మనలో, లక్షాధికార్లు వేలూ లక్షలూ వున్నారు; కాని వుండి యేమి ప్రయోజనమూ? ఆలక్షాధికార్లవల్ల జాతికి యేమి వైలక్షణ్యం కలుగుతున్నది?

గుర్రానికి తోక వున్నది. ఉంటే? ఏమిటి నంటే? ఆతోకతో దాని కదే విసురుకుంటున్నది; కాని యెవరి కేమి వుపకారమూ?

మన పంతులుగారు కోటీశ్వరులే కావలసివుంటే ధనమే పావనమైన యే మారువాడీ యింటనో పుట్టి వుందురు. ఏగుజరాతీ యింటనో పుట్టి వుందురు.

అదిలో మన పంతులుగారు, మారువాడీ కోటీశ్వరులకూ, గుజరాతీ కోటీశ్వరులకూ కాణాచి అయిన బొంబాయిలోనే వ్యాపారం ప్రారంభించారు. ఆబొంబాయిలో వుండగానే వారు ఐశ్వర్యవంతులున్నూ అయినారు.

అంతే. అంతే గాని మరి ముందుకి వెళ్ళలేదు.

అంటే? ఆబొంబాయి కోటీశ్వరుల జీవనపథాలకు వారు వెళ్ళలేదు. అసలు, ఆ బొంబాయి వాతావరణమే వారికి వెగటయినట్టున్నది. అంచేతనే వారు మద్రాసు ప్రవేశించినట్టున్నూ వున్నది.

అదివరకున్నూ మద్రాసులో మనవా రసంఖ్యాకు లుండినారు. అసలుమద్రాసే మనది; కాని అక్కడ అరవలు ప్రబలిపోయారు. అరవలు వచ్చి మద్రాసులో మన ఆంధ్రులను మైనారిటీలోకి పడగొంటేశారు. ఆంధ్రులకు మద్రాసు విదేశం అన్నట్టు తయారు చేశారు. అంచేత అక్కడ అనాదిగా వుండిన మన ఆంధ్రులు, అరవల ప్రాబల్యం కింద మణిగిపోయి, వీధికి వస్తే అరవంలో వ్యవహరించుకో వలసిన స్థితిలో కూలిపోయారు.

అప్పుడప్పుడు, జిల్లాలనుంచి వెళ్లి కొద్దిమంది ఆంధ్రు లక్కడ స్థిరపడుతూనే వచ్చారు; కాని వా రీవిషయం గమనించలేదు.

మన పంతులుగారు ఈస్థితిలో మద్రాసులో ప్రవేశించారు. వారపత్రికగా మాత్రమే వుండిన ఆంధ్రపత్రికను దినపత్రిక చేశారు.

దీనితో అక్కడ వాతావరణమే మారిపోయింది.

జిల్లాల ఆంధ్రులకు మద్రాసు ప్రయాణాలు తరుచయినవి. మద్రాసు వెళ్లడం అంటే షికా రన్నట్టు తయా రయినది.

అక్కడి ఆంధ్రులలో చలనం పుట్టింది.

ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావా లన్న కేకతో అరవలు దద్దరిల్లారు.

కోటీశ్వరులు కావలసిన మన పంతులుగారు, ఇలాగ, మనకు జాతీయనాయకు లైనారు. జాతీయనిర్మాత లయినారు.

* * * *

మన పంతులుగారు వారపత్రిక నడిపారు. దినపత్రిక నడిపారు. మాసపత్రిక నడిపారు.

ఇందులో వున్న విశేషం యేమి టంటే?

ఆవారపత్రికను పోలేది తెనుగులో మరొకటి లేదు. ఆదినపత్రికను పోలేదిన్నీ తెనుగులో మరొకటి లేదు. ఆమాసపత్రికను పోలేది కూడా తెనుగులో మరొకటి లేనే లేదు.

ఏపని చేసినా గొప్పగా వుండాలి. అనన్యమిర్లభంగా వుండాలి. ఇదీ వారి దీక్ష.

దుర్గాకళామందిరం వంటి థియేటరు మరొకటి తెనుగుదేశంలో మరెక్కడ వున్నదీ?

ఇంగ్లీషు నేర్చినవారు తెనుగులో మాట్లాడడమూ, రాయడమూ, చదవడమూ తప్పుగా—హీనాతిహీనంగా భావించే రోజుల్లో వారు ఆంధ్రపత్రిక ప్రారంభించారు.

ఏం? తెనుగులో యెందుకు ప్రారంభించాలి? ఇంగ్లీషు చేతకాకనా?

మన పంతులుగారు, మకుటం లేని చక్రవర్తి అన్నట్టు ఇంగ్లీషులో, పట్టా లేని బి. ఏ.

పైపెచ్చు, వీధికి వడితే యింగ్లీషే కాని తెనుగు చెల్లామణీ కాని బొంబాయిలో కాపరమూ, వ్యాపారమూనూ.

పత్రికాప్రారంభం కూడా అక్కడే.

ఇంగ్లీషుపత్రిక నడపా లంటే బొంబాయిలో లేవి సౌకర్యాలు లేవు. తెనుగు పత్రిక నడపా లంటే సౌకర్యాల మాటా యెందుకు, అక్కడ ప్రూఫురీడర్లు—కంపోజిటర్లు కూడా లేరు.

నిజంగా, ఆపత్రిక యింగ్లీషులో ప్రారంభించి వుంటే అది యిప్పు డెంత మహోన్నతస్థితిలో వుండేదో?

ఆంధ్రుల చేతిలోనుంచి పూర్తిగా జారిపోయిన "హిందూ" పంతులుగారి పోటీకి తాళలేక యెంత టకటకలాడిపోతూ వుండేదో?

ఆయింగ్లీషుపత్రిక చేయూతవల్ల తెనుగుజాతి హిందూదేశంలోనే కాక, సీమలో కూడా యెంత ప్రఖ్యాతి పొంది వుండేదో! ఎంత పలుకుబడిన్నీ సంపాదించి వుండేదో?

కాని, ఆంగ్లవిద్యాధికులలో కంటే అచ్చతెనుగువారిలోనే పంతులుగారికి జీవం కనపడింది. వారిని ప్రబోధిస్తేనే ఆంధ్రజాతి కోలుకోగలుగుతుం దని వారు గ్రహించారు. ఎప్పటి కయినా, వారివల్లనే దేశానికి ముక్తి అని వారు గుర్తించారు.

పంతులుగారి వూహ లేశ మయినా తప్పిపోలేదు.

ఆంధ్రపత్రికవల్ల మన తెనుగువారు చాలా ముందుకి వచ్చారు.

ప్రయిమరీ అయినా పూర్తి కాని తెనుగువారిలో, యివాళ, చక్కని ప్రపంచజ్ఞానం కనపడుతున్న దంటే—రాజకీయాలలో అపరిమిత మైన వుత్సాహోద్రేకాలు ప్రబలుతున్న వంటే—అపూర్వ మైన సంచలనం వురకలు వేస్తున్న దంటే కారణం ఆంధ్రపత్రిక.

ఆంధ్రపత్రిక ప్రారంభం కాకమునుపు, ఆంధ్రదేశం, మహాలయ అమావాస్యలా వుండేది. ఇప్పుడు? వసంతపూర్ణిమ లా వుంది.

భారతి విషయం కూడా యిలాంటిదే.

భారతి అనేకమంది కవులనూ, కథకులనూ, పండితులనూ పరిశోధకులనూ దేశానికి పరిచయం చేసినది. అనేకులను తయారుచేసినది.

ఆంధ్రరచయితలు, తమ రచనలను భారతి స్వీకరించకపోతే అది తమకు పరాభవంగా భావించి కుమిలిపోయే టంతటి గౌరవం సంపాదించిన దది.

ఎన్ని మాట్లు ప్రయత్నించినా తన రచనలు భారతి తిరస్కరించినందుకు వ్యస్తచిత్తు లయి, నాటికి నేటికీ భ్రష్టు లయివున్న యువకుల్ని నేను యెరుగుదును.

మొత్తానికి, భారతి, ఆంధ్రవాఙ్మయచరిత్రలో మహోజ్వలమైన కొన్ని ప్రకరణాలు తయారు చేసింది.

తెనుగుదేశంలో, పత్రికలద్వారా, యింత పని యే సంపాదకుడు చెయ్యగలిగాడో?

* * * *

ఒక వ్యక్తి యేకకాలంలో మూడు పత్రికలు నడపడం అంటే మాటల్లోది కాదు.

అందులోనూ తెనుగు దేశంలో—పైగా తెనుగుభాషలో.

ఇది మన పంతులుగారికి విలాసక్రీడగా వుండినది.

వారపత్రిక, దినపత్రిక, బ్రహ్మాండమైన భారతి—లక్షలుంటే గాని యివి నడిచేవి కావు.

దీనికి సాయం సంవత్సరానికి పాతిక ముప్ఫయివేల నష్టం.

ఎవరు భరించగలరూ?—ఎన్నాళ్లని భరించగలరూ?

పంతులుగారి ఆఫీసులోకి ఒకవైపునుంచి దుగ్ధప్రవాహంతో పాటు స్వర్గవాహిని వురికేది.

దాని తాలూకు ఒక చిన్న పాయను పంతులుగారు పత్రికల కని మళ్లించారు.

సరి, [illegible] పత్రికనుంగా వెళ్లిపోయింది.

[illegible] ప్రకటించడం—పేజీలు పెంచడం [illegible] — [illegible] — [illegible] [illegible] [illegible] లేకపోవడం— [illegible] యివి [illegible] పత్రికల [illegible]. కాని యీవిషయంలో మాత్రం పంతులుగారి పత్రికలు తెనుగుపత్రికలు కావనే చెప్పాలి.

ఏమంటే! [illegible] యెప్పుడూ చెయ్యలేదు. నామమాత్రమైన [illegible] అయినా యెప్పుడూ లేదు.

ఇంతేనా! [illegible] కొత్త [illegible]. కొత్త [illegible]. కొత్త [illegible]. [illegible] కొత్త నష్టం.

అయితే యేం? పత్రిక నిలపడానికి వల్లకాదు కనక—లాభం కోసం యెప్పుడూ ఆశ లేదు కనక—నష్టం యెలాగా తప్పదు కనక—ఆంధ్రులకు ఇలాంటి పత్రికలు ఇవ్వడానికి మరొక దళ్వరూ పూనుకోలేదు కనుక ఎంత కావలిస్తే అంతా ఖర్చు పెట్టడమే. ఎంత నష్టం వస్తే అంతా భరించడమే.

ఏలోపమూ రానివ్వడానికి వల్లకాదు.

అయితే; నష్టం అనేది పంతులుగారి కొక్కరికే కాదు. అది తెనుగులో పత్రికలు నడుపుతున్న తెనుగువారి కందరికీ నిత్యప్రసన్నమే.

ఈవిషయంలోనే అస్మదాదులకు పంతులుగారితో సాటి. తక్కిన సందర్భాల్లో మాత్రం వారు వేరు. మేరు సర్వాత్మనా వేరు.

ఈసందర్భంలో యింకో విశేషం.

తెనుగుపత్రికలకు బలవంతపు ఫ్రీలిస్టులు తప్పవు. ఇది ఆంధ్రజాతికి గల ప్రత్యేకవిశిష్టత,

“నా వొక్కడి కోసమే మీరు పత్రిక అచ్చువేస్తారు టండీ? మీరు వేయించిన ప్రతులలో వొక్క టయినా మిగలదు టండీ? అది నాకు పంపితే మీకు అదనంగా తగిలే నష్టం యేమి టండీ! మా లైబ్రరీకి మీరు చందా యిచ్చా మనుకోండీ! దేని కయినా ధర్మ మనేది లేకపోతే యెలా గండీ?” ఇదీ ధోరణి.

పంతులుగారి ప్రవృత్తి—దర్జా వేరు కనక, ఈధోరణిలో కొంచెం మార్పు, మరికొన్ని కొత్తపోకడలు.

ఏమయినా, తెనుగుపత్రికలకు బలవంతపు ఫ్రీలిస్టులు తప్పవు.

ఒకమాటు, పంతులుగారు, ఆంధ్రదినపత్రిక ఫ్రీలిస్టు ౮ వందలని చెప్పారు.

౮ వందలు. ౧౯ వేల ౨ వందల రూపాయలు. గుండె తారుమని పోయింది.

ఏమి దేశం! ఏమి జాతి! ఏమి మందబుద్ధి!

ఇది యిలా వుండగా!

తెనుగు పత్రికల [illegible] అనేకులు [illegible] పత్రిక పోటిపత్రికలకు [illegible] [illegible] [illegible]. అది తమ [illegible] లోపం. తమ పత్రికకు నామోషి.

అది [illegible] పత్రిక తమ పత్రికతో సాటి [illegible]!

కాని, మన పంతులుగారు [illegible] [illegible]. [illegible] లాంటి లేదు.

ఇంతే కాదు.

తమ పత్రికలవల్ల యేటా [illegible] మైన నష్టం వస్తూ వుండినా, పంతులుగారు, [illegible] పత్రికల కనేకాలకు [illegible] మైన విరాళా లిచ్చేవారు. “దేశానికి ఎన్నో పత్రికలు కావాలి. [illegible]. ఉత్సాహంవున్నది. దేశీయులకు ఇంగితజ్ఞానం లేదు. ఏం చేస్తారు పాపం” ఇదీ వారి భావసరణి. దీనికి ముక్తాయింపే బహువైన విరాళప్రదానం.

* * * *

ఏతావిత్తి సముద్రంతో డియ్యాడం—గాజుగోట్లాల సాయంతో ఆకాశంమీది చుక్కలు లెక్కపెట్టడం—మన పంతులుగారి జీవితవిశేషాలు వివరించడం—ఈమూడూ వొకటే రాశిలోవి.

(దీని తరువాయి ౧౩౦ పేజీ చూడండి)

గతసంచికలో దీని వుపక్రమణం చూసి యిద్దరు స్నేహితులు "విమర్శకోసం యెదురుచూస్తున్న"ట్టు రాశారు. ఒక స్నేహితుడు మాయింటికే వచ్చి "యేమంత గొప్ప ఫిలిమోయ్?" అని పెదవి విరుస్తూనే "సరే కానియ్యి" అంటూ ప్రోత్సహించాడు.

ఉత్తరాలు రాసినవారిలో కూడా వొకరు ఇలాగే తేల్చారు. కాని రెండోవారు మాత్రం "డైరక్టరునకును, కవికిని గూడ ఉద్దేశమునకు తగిన సంస్కారమును, ప్రయత్నమున కనురూప మైన అనుభవమును ఉన్నట్లు లేదు. ఉండినయెడల యిది యెంతో చక్కని సాంసారిక "ఫిలి" మయి యుండెడిది. మరియు, నీవిమర్శకు చాల అగత్య మున్నది. ఈఫిలిము ఇక మారకపోయినా, ప్రేక్షకుల కయినను నీవిమర్శవల్ల విషయము తెలియగలదు. అది చాలా అవసరము. మనలో ఫిలిము ప్రేక్షకులు చక్కని అభిరుచి కలవా రయితే డైరక్టర్ల నిర్లక్ష్య భావము వెంటనే చక్కబడగలదు. ఇప్పటి డైరక్టర్లలో అనేకులు ఫిలిముకు పరిశ్రమ విడిచిపెట్టవలసిన సందర్భము మున్ను ఏర్పడగలదు. ఇప్పుడు మనలో డైరక్టర్లును, ప్రజలును ఒక్క అంతస్తునందే ఉన్నారు. ఎప్పటికి కాని ఉభయులును ఒక్కమా రయినా పరిణతబుద్ధులు కావలయును. లేక ప్రేక్షకులను బట్టి యైన డైరక్టర్లకు ఉత్తమాభిరుచులును, కళాదృష్టియు కలుగవలెను. ఇంతకు మించి మరొక మార్గము లేదు" అని రాశారు.

ఇది బాగా సత్యంగా కనపడుతున్నది.

ఏతావతా: "చక్కని సాంసారిక "ఫిలి"మయి యుండెడిది" అనే నామిత్రుని సూచన డైరక్టరు అంగీకరిస్తారని తోచదు. ఫిలిములో యిందుకు తగిన సూచనలేమీ లేవు. పైగా "సత్యనారాయణవ్రతం" అనే పేరే యిందుకు ప్రతిబంధకంగా వుంది. ఇంతే కాక: కథలో సాంసారికతను పోషించే ఘట్టాలు కొన్ని నిరాలోచనగా తుంచివెయ్యబడ్డాయి. అనేకాలు స్పృశించబడనే లేదు.

అలా అని సత్యనారాయణస్వామి మాహాత్మ్యం అయినా సమగ్రంగానూ, సక్రమంగానూ చూపించబడ లేదు. నిజానికి, పేరును బట్టి చూస్తే, యీఫిలిములో, సత్యనారాయణస్వామికి వుండే ప్రాముఖ్యం మరెవరికీ లేదు. ఫిలిమును బట్టి చూస్తే, యిందులో, సత్యనారాయణస్వామికంటే మరి సత్రకాయలు కనపడరు.

ఈఫిలిము తయారుచెయ్యడంలో డైరక్టరు చేసిన పెద్దతప్పిదీ. పెద్దవీ, చిన్నవీ అయిన తక్కిన తప్పు లన్నీ దీన్నిబట్టే యేర్పడి దీని చుట్టూగానే అల్లుకుపోయాయి.

సత్యనారాయణస్వామి యీఫిలిములో మూడు మాట్లు సాక్షాత్కరించాడు. కొంచెం వెనకా ముందూ తేడా లుండినా, ఆమూడు సందర్భాలూ అందుకు బాగా తగినవే. కాని, అవి చాలవు. అధమం, మరో రెండు మూడు మాట్లయినా స్వామి సాక్షాత్కారం చాలా అవసరం. అలా కాకపోవడంవల్ల, కథకి తీరని వొకానొక వెలితి యేర్పడ్డది.

ముందుముందు సందర్భా లన్నీ వాటంతట అవే వస్తూ వుంటవి; కనక యిక వివరాలకు వెడదాము.

౨

పాత్రలు

౧ సత్యనారాయణస్వామి

ఈపాత్ర ధరించినవారు వాడ్రేవు కామరాజుగారు. వీరు పట్టభద్రులు. వీరిది పొడుగూ పొడుగూ సరిపోయిన చక్కని మూర్తి. ఈపాత్ర వీరికి చక్కగా అమరింది. వేషం మొలిచినట్టున్నది; కాని కృత్రిమంగా లేదు. రాజోచిత మైన మందహాసం ఆగంభీరముఖానికి చక్కని వన్నె చేకూర్చింది.

అన్నీ బాగానే వున్నవి; కాని వాచికం యేమీ బాగా లేదు. వీరు వొక్కమాటే మాట్లాడారు. ఆకాస్తలోనే యీలోపం స్ఫుటంగా కనపడింది. ప్రయత్నపూర్వకంగా పరభాష మాట్లాడినట్టు కనపడింది. సహజ మైన, వీరి, ఉచ్చారణే అలా వుంటుందో, డైరక్టరు దిద్దుబాటే అలా వుందో నాకు తెలవదు.

దీనికి సాయం డైరక్టరు ఈపాత్రకు దారుణా లైన దోషాలు కొన్ని సంఘటించారు. ౧ రాజుని మందలించినప్పుడు ఈపాత్రకు రెండు చేతులే వున్నవి. యోగిరూపం

విడిచి నిజరూపం ధరించినప్పుడున్నూ రెండే చేతులు: కాని చిట్టచివర సాక్షాత్కరించినప్పుడు మాత్రం నాలుగు చేతులు వచ్చినవి. ఇది హాస్యాస్పదంగా వున్నది. డైరక్టరుకు యీవిషయంలో నిశ్చితమైన పరిజ్ఞానం లేదని చెప్పను. కాని, నిర్లక్ష్యమో, మరుపో పూర్తిగా వున్నది. ఇది రసాభాస చేసింది.

మరిన్ని.

"సద్దోషులను శిక్షించడం, దోషులను శిక్షించలేకుండా విడిచిపెట్టడం రాజధర్మాలు కావు. ఈపద్ధతి పనికి రాదు. గుప్తాలు నిర్దోషులు. వారి విడుదల నీకు శ్రేయస్కరం".

స్వామి, రాజుతో అన్న మాట లివి.

దీని భావం యేమిటి?

కథ చూసినా, సందర్భం చూసినా దొంగలు నిర్దోషులు. గుప్తులున్నూ నిర్దోషులు. రాజున్నూ యేమీ యెరగడు. లోభి, తన్నూర్లలంగా తన యెడల ద్రోహి అయిన సాధుగుప్తునకు కష్టములు కలిగించడం కోసం చౌర్యప్రకరణం అంతా స్వామి స్వయంగా కల్పించింది. "మాయయా సత్యదేవస్య సంప్రాప్తం కైస్తయో ర్వచః" అని సత్యనారాయణవ్రతకథ. డైరెక్టరు దీన్ని విడిచిపెట్టలేదు; కాని యీవిషయం వారు సరిగా నిర్వహించలేక పోయారు. స్వామి ప్రభావంవల్లనే దొంగలు అతిసులభంగా రాజస్వం దోచుకున్నారు. స్వామి ప్రభావంవల్లనే గుప్తులు రాజభటులచే బద్ధు లయినారు. స్వామి ప్రభావంవల్లనే విచారణ చెయ్యకుండానే రాజు గుప్తుల ధనం స్వాధీనపరుచుకుని, వారిని కారాబద్ధులు గావించాడు. అయితే ఎట్టకేలకు తెలివివచ్చి, తన తప్పిదం తెలుసుకుని, సాధుగుప్తుడు చెరసాలలో స్వామికి మొక్కుకున్నాడు. అక్కడ గుడిసెలో అతని భార్యా, కూతురూ వ్రతం చేశారు. దీంతో స్వామికి అనుగ్రహం కలిగింది. అంటే యేమన్నమాట? గుప్తులను విడుదల చేయించవలసి వచ్చింది. అందుకోసం రాజుకి కలలో కనపడవలసి వచ్చింది. కనపడి? "ఇదంతా నాలీల" అని స్ఫురించేటట్టు గంభీరంగా మందహాసం చేస్తూ, వరదహస్తంతో వాత్సల్యం ప్రకటిస్తూ "గుప్తులు నిర్దోషులు. వెంటనే వారిని విడిపించు. వారిడబ్బు వారికి ముట్టజెప్పు. సత్కరించు. ఆదరించి పంపు" అనే భావం వచ్చేటట్టు చెప్పాలి. ఇప్పుడు ఏమయినదీ? రాజు వొట్టి పశువు. అజ్ఞాని. విషయలంపటుడు. వ్యసని. రాజకార్యాలంటే అతనికేమీ లక్ష్యం లేదు. గుప్తులను అక్రమంగా శిక్షించాడు. దానికి స్వామికి కోపం వచ్చింది. "చూడు నిన్నేం చేస్తానో?" అన్నట్టు భయపెట్టాడు.

ఇది కథను మలినపరిచింది. ఫిలిమును ధ్వంసం చేసింది.

రాజు వట్టి సత్రకాయ కనక అతనివిషయం యిక్కడే రెండుమాటలు చెప్పేస్తే తీరిపోతుంది.

రాజుపాత్రధారి అందుకు సుతరామూ తగడు.

రాజుని శూన్యమున్తకంతో ప్రవేశపెట్టడం అశాస్త్రీయం. ఉన్న తాపనంమీద కంటే రత్నకంబళీమీద అతన్ని కూర్చోబెట్టవలసింది. చదరంగం ఆడుతున్నట్టు చూపించడం కొత్త భావమే. కాని అది ఆకాలానికి పనికి రాదు. ద్యూతక్రీడ పెడితే బాగుండేది.

ఇక్కడ ఇంకొక సంగతి.

గుప్తులు నిర్దోషు లని చెప్పడానికి స్వామి రాజుకు సాక్షాత్కరించాడు. అయితే అది కలలో జరిగిందా? మేలుకుని వుండగా నేనా? కలలో అయితే, అది కల అనిపించుకోవడం లేదు. ఫిలిములకు సంబంధించిన పరిభాష నాకు తెలవదు. కనక వివరంగా చెబుతున్నాను. రాజు నిద్రిస్తూనే వుండాలి. నిద్రాముద్రితమైన వొక శరీరం అలాగే వుండగా, మరొక శరీరం లేచి కూచుని, మంచందిగి, సాష్టాంగపడి, దోసిలి వొగ్గి మోకాళ్లమీద నిలిచి వుండాలి. స్వామి వుపదేశం వినాలి. ఇదంతా చేసిన శరీరం తటాలున అదృశ్యమై మొదటి—నిద్రాముద్రిత మయి వున్న శరీరం వులిక్కిపడి లేచి విభ్రాంతి పొందినట్లు—ఇలా చేస్తే గాని అది కల అనే స్ఫురణ కలగదు. అలా కాక: రాజు మేలుకున్నాడా? అయితే, స్వామి సాక్షాత్కరించినప్పుడు మంచంమీద కూచుని వుండడం చాలా అనుచితం.

ఈ విషయం డైరక్టరు గమనించకపోవడం యేమీ బాగా లేదు.

మళ్లీ స్వామి సంగతి.

పైని, స్వామి మరికొన్ని మాట్లు ప్రత్యక్షం కావడం చాలా అవసరం అని చెప్పను. ఇప్పుడు ఆసందర్భాలు వివరిస్తాను.

౧. సాధుగుప్తుడు వాణిజ్యంకోసం పడవమీద బయలుదేరాడు.

సత్యనారాయణవ్రతం చేస్తానని అతను చాలా కాలం కిందట మొక్కుకున్నాడు; కాని కోరిక సిద్ధించినా ఆ మొక్కు తీర్చుకోలేదు. వాయిదాల మీద వాయిదాలు వేశాడు. సంవత్సరాలమీద సంవత్సరాలు గడచిపోయాయి. వ్రతం చెయ్యవలసిన సందర్భాలెన్నో వచ్చినవి; కాని అతను అందుకు పూనుకోలేదు. మాటిమాటికీ భార్య పోరుతూ వుండినా అతను లెక్క చెయ్యలేదు. చివరిమాటు, అమె, రేపు పడవప్రయాణం అనగా తొలినాటి రాత్రి వ్రతం సంగతి జ్ఞాపకం చేసింది. ససేమిరా అన్నాడు. మన్నాడు నిర్లక్ష్యంగా అల్లునితో బయలుదేరాడు.

స్వామికి ఆగ్రహం రావడానికిది చక్కని సన్నివేశం. బలమైన కారణమున్నూ.

"తౌ గతౌ నగరం రమ్యం చంద్రకేతోర్నృపస్య చ
ఏతస్మిన్నంతరే కాలే సత్యనారాయణః ప్రభుః
భ్రష్టప్రతిజ్ఞ మాలోక్య శాపం తస్మై ప్రదత్తవాన్
. దారుణం కఠినం చాస్య మహ ద్దుఃఖం భవిష్యతి"

అని వ్రతకథలో యీవిషయం జ్ఞాపకం చెయ్యబడ్డది కూడాను. కాని డైరక్టరు ఇది గమనించలేదు.

పడవ బయలుదేరినప్పుడు, అదొక గంభీరమైన ఘట్టంగా యేర్పరచడంలోనూ, లీలావతీసాధుగుప్తుల చేత హృద్యమైన సంభాషణ చేయించడంలోనూ, కళావతీ భద్రగుప్తుల విరహాఖిన్నముఖాలు ప్రదర్శించడంలోనూ డైరక్టరు చూపించిన ప్రతిభ, నిజంగా, అతిలోకరమణీయంగానూ, అనిర్వచనీయంగానూ, అనితరదుర్లభంగానూ వున్నది. అయితే, ఆసమయంలో, అంటే ఇదంతా చేశాక, సత్యనారాయణస్వామి, పడవ యెదట, ఆకాశాన, జోడు కలిచి, వికటమైన చిరునవ్వుతో "నీ పెళ్లాం యెంత పోరినా నన్ను పూజించకుండా వెళుతున్నావు కాదూ? నే నంటే నీ కింత నిర్లక్ష్యంగా వుంది కాదూ? సరే. జ్ఞాపకం వుంచుకో" అన్నట్లు తర్జనితో టొకాయిస్తూ శిరఃకంపం చేసినట్లు జనాంతికంగా కనబడి వుంటే ఆప్రతిభకు ఎంతటి నైశిత్యం—ఎంతటి ఔన్నత్యం—ఎంతటి ప్రశంస కలిగివుండును? కథకున్నూ ఎంతటి జటిలత యేర్పడి వుండును?

౨ రాజుగారి కోటలో దొంగలుపడ్డారు. రత్నాభరణాలతో నిండి వున్న రెండు పెట్టెలెత్తుకుపోయారు.

అయితే: ఇది మామూలు దొంగతనమా? ఇక్కడ స్వామి ప్రమేయం లేదూ?

డైరక్టరు ఈవిషయం కూడా బాగా గుర్తించలేకపోయారు. దొంగతనం కూడా చాలా అసందర్భంగా వున్నది.

జవాహిరీ వున్నది దిట్టమైన కొట్టు కాదు. మేడమీదే వుందనా, కిందే వుందనా అది బహిర్గత అనుబయలు. పైగా, ఆపెట్టెలు పిట్టగోడకి చాలా దగ్గిరగా వున్నవి. తిన్నమీద వున్న పెట్టె పుచ్చుకొని, దొంగ, ఒక్క అంగలో పిట్టగోడ చేరుకున్నాడు. దొంగలు కాపలా వున్నది కొట్టుకి గాదు, పెట్టెలకు.

ఇదంతా సంభవమా? బండరాళ్లతో కారాగారం నిర్మించిన రాజు జవాహిరీకి భద్రమైన కొట్టుగది నిర్మింపించుకోడం యెరుగడా?

ఇది పూర్తిగా అసందర్భంగా వున్నది.

గుప్తులను కారాబద్ధులను చెయ్యడం స్వామి సంకల్పం. దానికోసం యీ దొంగతనం కల్పించబడ్డది.

కనక, ముందు, బలమైన కోట—తరవాత దృఢమైన రాజప్రాసాదం—అందులో దిట్టమైన ధనాగారం. ద్వారంలోనూ, రాజప్రాసాదం చుట్టూరానూ, ధనాగారం చుట్టూరానూ యమకింకరులవంటి రక్షకపురుషులు—ఇలాంటి దృశ్యాలు చూపించాలి. ఒక్కమాటు స్వామిని కనపరచాలి. వెంటనే దొంగలు. రక్షకపురు

షులు మైకం కమ్మి పడిపోవడం—దొంగలు సొంత యింటోలాగే నిరభ్యంతరంగా ప్రవేశించడం—ధనాగారం తలుపులు తెరుచుకోవడం—పెట్టెలు పట్టుకుపోవడం—వెంటనే రక్షకపురుషులు మైకం వొదలి దొంగలను తరమడం—ఇలాంటి కల్పన చెయ్యాలి. డైరక్టరు యీ విషయం బొత్తిగా గ్రహించలేదు. చేసిన దాన్లో యేమీ అర్థం లేదు.

ఓ పెద్దగొల్ల సత్యనారాయణవ్రతం చేశాడు. పరిసరాలు బాగానేకల్పించబడినవి. ప్రసాదవినియోగం జరిగింది. కలావతి భక్తితో చెయ్యి చాపింది కాని, గొల్లలు కులం తక్కువవాళ్లు కావడం వల్ల లీలావతి, కూతురు చెయ్యి వెనక్కి తీసేసి, ఆమెని వెంటబెట్టుకు బయలు దేరింది. ఇంతవరకూ బాగానే జరిగింది. కాని దీనికి స్వామిక్రుద్ధు డయినాడు. పాము వచ్చి లీలావతిని కరిచింది.

పామెలా వచ్చిందీ? ఇది నిజమైన పామా? స్వామి లీలా! లీల అనే డైరక్టరు నిశ్చయం. అయితే, పామును చూపించడానికి ముందు, స్వామిని కోపమూర్తిగా చూపించవద్దా?

ఇక్కడ మరొక అసందర్భం.

గొల్లలు తయారు చేసిన స్వామి ప్రసాదం పుచ్చుకోడానికి, లీలావతికి, ఆభిజాత్యం అడ్డు వచ్చింది. ఇది వుచితంగానే వున్నది. కాని, నిజానికిది స్వామి యెడల పూర్తిగా తిరస్కారం. ఇది సహించతగ్గది కాదు. లీలావతిని తప్పకుండా శిక్షించాలి.

డైరక్టరుకి ఈసంగతి బాగా తెలుసు; కాని దానికి విధానం తెలపలేదు. ఇక్కడ, వారు, పూర్తిగా పొరపడ్డారు. ఏమంటే? లీలావతి తప్పుచెయ్యగా, వారు కలావతికి శిక్ష విధించారు.

కొంచెం వివరిస్తాను.

కలావతి లేకలేక కలిగిన బిడ్డ. పైగా ఏకైకసంతానం. అల్లారుముద్దుగా వున్నది. తల్లిదండ్రులకు బతుకంతా ఆమె తోటే వుంది. ముఖ్యంగా తల్లి ఆమెకి కష్టం కలిగితే సహించలేదు. కట్టెలు సంగ్రహించేటప్పుడు కలావతి చేతికి ముల్లు గీసుకుపోయి రక్తం రాగా లీలావతి పడిన బాధ మనం చూసే వున్నాము. కనక పాము కలావతినే కరిస్తే? కులం తక్కువ అయిన గొల్లలు చేతి ప్రసాదంవల్లనే మళ్లీ ఆమె బతికి లేచి కూచుంటే?

ఇలా కాక: లీలావతినే పాము కరవడంవల్ల ఆమె కష్టాలన్నీ గతార్థాలయిపోలేదూ? మరణం సకలబాధా నివారిణి కాదూ?

ఇక్కడ వొక్క సంగతి జ్ఞాపకం చేస్తే, యీసందర్భంలో డైరక్టరు చేసిన తప్పు బాగా తెలుస్తుంది.

తమవారి సుఖస్థితినీ, శీఘ్రాగమనాన్నీ కోరి లీలావతీ కలావతీ యింటో వ్రతం చేశారు. తమపడవ రేవు చేరుతున్న దనే వార్తవిని, చేతిలో పడనున్న ప్రసాదం పుచ్చుకోకుండా కలావతి రేవులోకి పరిగెత్తింది. ఫలం? పడవతో గూడా భద్రగుప్తుడు ఏటిలో మునిగిపోయాడు. ఏం? అక్కడ గొల్లగూడెంలో కలావతి లాగే, యిక్కడ భద్రగుప్తుడున్నూ నిర్దోషి కదా, అతని కెందుకు రావాలీ యీ అవస్థ?

ఉన్నదల్లా యేమి టంటే? నిజానికి భద్రగుప్తునకు వచ్చిన కష్టం యేమీ లేదు. స్వామి ఉత్సంగంలో అతను కులాసాగానే వున్నాడు. ఈలీల వల్ల బాధపడినది కలావతి. ఆసందర్భంలో ఆమె అవస్థ యెవరి కయినా బోధపడుతుంది.

ఇక్కడ యింత వివేచన చూపగలిగిన డైరెక్టరు గొల్లగూడెం దగ్గిర యింత పొరపాటు చెయ్యడంలో యేమీ అర్థం కనపడ్డం లేదు.

ఇది యిలా వుండగా:

స్వామి సాక్షాత్కరించివున్న సందర్భాలలో కూడా వొకదానిలో వొక అసందర్భం వున్నది.

కారాముక్తులై గుప్తులు ముందువూరికి బయలుదేరారు. ఒక మకాములో, సాధుగుప్తుడు, పడవదగ్గిర యేటిగట్టున కూచుని జమాఖర్చులు చూసుకుంటున్నాడు. ఇక్కడ జరిగిన మరికొన్ని అసందర్భాలు మరొక చోట చూసుకుందాం. మరి ప్రకృతం యేమిటంటే?

ఇక్కడ, స్వామి, నిజరూపంతో మనకు కనపడవలసిన అవసరం వున్నదా? ఉంటే అది ముందే కావాలి. మన కళ్ల యెదటే స్వామి యోగి అయి సాధుగుప్తుడిదగ్గిరికి వెళ్లాలి. కాని, డైరక్టరు, యోగి స్వామి అయినట్టు చివర కనపరిచారు. దీనివల్ల ఔచిత్యం పూర్తిగా చెడినది.

మణికనకరూపమైన ద్రవ్యరాసు లన్నీ ఆకూ అలమూ అయిపోవడంవల్లనే—మళ్లీ ఆ ఆకూ అలమూ ద్రవ్యరాసు లయిపోవడంవల్లనే గుప్తులకూ, యోగి సత్యనారాయణస్వామి అనే స్ఫురణ కలిగింది. కనక యిక్కడ స్వామి నిజరూపం ప్రేక్షకులకోసం గాని, గుప్తుల కోసం కాదు. కాగా, స్వామి నిజరూపమే ముందు చూపించాలి. ఏమంటే? కష్టాలు గట్టెక్కినవి. గొప్పలాభమున్నూ వచ్చింది. ఇంకా లాభం గడించాలని ప్రయత్నిస్తున్నారు గుప్తులు. ఇప్పుడు వారి—ముఖ్యంగా సాధుగుప్తుని ప్రవృత్తి యెట్లున్నదీ? స్వామికి ఈజిజ్ఞాస కలిగింది. లేకపోతే యోగిరూపంతో పరీక్ష చెయ్యవలసిన అవసరం యేమీ లేదు. కనక ముందు నిజరూపంతో యీ జిజ్ఞాస చేసుకున్నట్టు కనపరిచి యోగిగా మార్చాలి. చివర యోగిరూపం విడిచి నిజరూపం వహించినట్టు చూపించడం శుద్ధతప్పు.

మరొకటి.

యోగి నిజరూపం పొంది స్వామి అయినాడు. అయితే పల్లంలోకి వెళ్లిపోవడం యెందుకూ? దాల్లో యేమి విశేషం వున్నదీ? ఈపద్ధతి రాజుదగ్గిర అవలంబించలేదేమీ? చివర కూడా అవలంబించలేదేమీ?

ఇలాగ, యీఫిలిములో, డైరక్టరు, సత్యనారాయణస్వామి ప్రాముఖ్యాన్నీ, ఔచిత్యాన్నీ చేతులారా మలినపరిచారు.

ఇది పూర్తిగా అనుచితమైన పని.

మరిన్నీ,

స్వామి "గుప్తాలు నిర్దోషు" లన్నాడు. సత్రం గుమాస్తా కూడా "గుప్తాగారు—" అంటూ ప్రారంభించాడు. కారాముక్తులై గుప్తులు ముందువూరికి వెళ్ల డానికి ముందు తెరమీది డైరక్షన్సులో కూడా "గుప్తాలు" అని వాడబడ్డది. ఇది బాగా లేదు. ఇది యింగ్లీషు నేర్చినవారు పలికే మాట. గుప్త లంటే బాగుండేది. గుప్తలనినా బాగుండేది. ఇప్పుడు కటువుగా వున్నది.

౨ సాధుగుప్తుడు

ఈపాత్ర ధరించినవారు దేవరకొండ "రామమూర్తి" గారు. వీరున్ను పట్టభద్రులు. ఆంగిక, వాచికాహార్యాలు వీరిందుకోసమే పుట్టారా అనిపిస్తున్నవి. నిజంగా, రామమూర్తిగారు సాధుగుప్తుడుగా నటించి వుండకపోతే యీఫిలిముకి ఈపాటి ఆదరమైనా కలక్కపోవు నేమో?

అయితే:

ఈపాత్ర విషయంలో డైరక్టరు నిర్వచనం యేమిటి? వారు దీనికి తగిన పరిణతి యివ్వగలిగారా? ఇందులో రామమూర్తిగారి చాతుర్యం చక్కగా ప్రదర్శించబడ్డదా! లేక, నిరుపయోగం చెయ్యబడకుండా వున్నదా?

ఇక యీ విషయాలు పరిశీలిద్దాము.

సశేషం

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

వ్యాఖ్యానములు

బాపినీడుగారు మరో అడుగు ముందుకి వేస్తారా?

"మన ఆంధ్రులు అంధులు కారు. తెలుగువారు తెలివి తక్కువవారు కారు. ఎంత సమర్థత ఉన్నప్పటికిని, ఎంత విజ్ఞాన మున్నప్పటికిని ఆంధ్రులలో ఎక్కడో, ఏదో, ఒక గొప్ప లోపము కనబడుచున్నది.........మనలో ఎంత గొప్పవా రున్నను ఏదో ఒక మహాలోపమువలన మనలో మనము కలహించుకొని ఒకరిపై ఒకరు తప్పు లెన్నుచునే విఫలుల మగుచున్నాము."

మద్రాసులో, గవర్నమెంటు టెక్నాలజీస్కూలుకు సంబంధించిన ఆంధ్రవిద్యార్థులు, తమ సంఘానికి అయిదో వార్షికోత్సవం చేసుకున్న సందర్భంలో మాగంటి బాపినీడుగారికి కలిగిన ఆవేదన యిది.

బాగానే వుంది.

ఆంధ్రులు అంధులు కారు. నిజమే. ఖండసిద్ధర, తరుచు, కనురెప్పలు కిందకి లాగేస్తూ వుండినా, ఆంధ్రులు, అప్పుడప్పుడు ఇలాగ లోకం చూడగలరు.

మిత్రులు బాపినీడుగారికి, ఆంధ్రులలో యేదో వాకానాకి గొప్ప లోపం వున్న దని అవగాహన కావడం చాలా ప్రశంసించ తగ్గ సంగతి. అయితే: అదేమిటో స్పష్టంగా తెలవడానికి, వారికి, యింకా తపన చాలదు. వారి యీ ఆవేదన స్థిర మైనదన్న కాదు. అంచేత కూడా వారికి అసలు సంగతి బోధపడదు.

ఉన్న దల్లా యేమి టంటే?

ఆంధ్రులు కాంగ్రెస్సు వూబిలో పాతుకుపోయారు. ఇదీ వున్న ఆలోపం. బాపినీడుగారికి, తెర వెనక వున్నట్టు మసక మసకగా కనపడుతున్న లోపం యిదీ.

నిజానికి, మనవారు చాలా బుద్ధిమంతులే. చురుకైన వారే. కష్టపడి పని చేసేవారే. సమయం వస్తే ప్రాణాలుకూడా సంతోషంతో సమర్పించేవారే. కాని, యెంత చేసినా, భావదాస్యం చేసిన దంతా బుగ్గి చేసేస్తున్నది.

ఇలా చెప్పినంత మాత్రాన కాంగ్రెస్సాంధ్రులకు తృప్తి కాదు. మనస్సుకే యెక్కదు. అసలు సింహావలోకనం చేసుకునే స్వభావమే లేదు వారికి. ఇక లోపాలేలా తెలుస్తవి?

పావలా పట్టాదారు దగ్గిరనుంచి—వలంటీయరు దగ్గిరనుంచి రాష్ట్రీయసంఘాధ్యక్షుని దాకా కాంగ్రెస్సాంధ్రుల అందరి తాహతూ వొక్కటే. ఎక్కువ తక్కువ లేమీ లేవు.

వారికి కాంగ్రెస్సు నియంతలు తాఖీదులు పంపుతారు. ఆ తాఖీదుల పుట్టు పూర్వోత్తరాలతో కాంగ్రెస్సాంధ్రుల కేమీ ప్రమేయం లేదు. ఏమి టని అడగడాని కధికారం లేదు. అలాంటి సత్తా కూడా లేదు.

కళ్ళు మూసుకుని వాటిని అమలు జరపడమే వారి విధి.

నిజానికి, ఒకరు చెప్పినట్టు చెయ్యవలసివచ్చినప్పుడు, ప్రతిభ చూపించవలసిన పనేమిటీ? కల్పనలు చెయ్యవలసిన అవసరం యేమిటీ? ఎత్తులమీద యెత్తులు వెయ్యవలసిన జరూరున్నూ యేమిటీ?

పని. పని. పని. వొత్తి లేబరు తప్ప యిక అక్కడ కావలసిం దేమి వున్నదీ?

ఈస్థితిలో వలంటీయరుకంటే రాష్ట్రీయసంఘాధ్యక్షుని విశేషం యేమిటీ?

ఆంధ్రు లీ స్థితిలో వున్నారు.

ఆంధ్రత్వం చంపుకుని గడికట్టని భారతీయతకోసం అంగలార్చడంవల్ల ఆంధ్రులకు వచ్చిన ఆపత్తిది.

ఆంధ్రుడు ఆంధ్రత్వంకోసం తపస్సు చేస్తే యీ దురవస్థ పట్టదు.

ఒక జాతిని మళ్ళీ నిర్మించడమంటే—ఒక దేశాన్ని మళ్ళీ వికాసం పొందేటట్టు చెయ్యడమంటే పైపైన లేదు.

ఎవడిమట్టుకు వాడు తన దేశంకోసం పని చెయ్యాలంటే అక్కడ ప్రతిభ చూపించాలి. కల్పనాశక్తి కనపరచాలి. నిర్మాణ చాకచక్యమూ, నిర్వహణసామర్థ్యమూ వెల్లడిపరచాలి.

దీనికి రాజనీతిపరిజ్ఞానం కావాలి. వశీకరణశక్తి వుండాలి. బాధ్యత అంటే యేమిటో తెలవాలి.

ఇంత పని చెయ్యడం—ఇలాంటి విశిష్టత కనపరచడం అందరికీ సాధ్యమా?

పావలా కాదు, రూపాయి కాదు, వంద కాదు, వెయ్యి కాదు, లక్ష కాదు, కోటి—ఎంత చెల్లించినా యిక ఆవ్యక్తిని "నువ్వా నేనా?" అనడానికి వొకరికి అర్హత వుంటుందా? గుండెలు తాళతాయా?

ఇలాంటి సందర్భం యేర్పడితే పొల్లంతా పుష్పం మొగిరిపోతుంది. వజ్రంవంటి గింజ లెక్కకు వస్తుంది.

అంటే యేమిటీ?

నిజమైన నాయకుడు బయలుదేరతాడు. వినయ విధేయతలు గల అనుచరులు పుట్టుకు వస్తారు.

ఒకరి లోపాలొకరు ఎన్నడానికి వీలుండదు. ఒకరిని వొకరు తిరస్కరించడానికి అవకాశం వుండదు.

ఆనాయకుడి ఆజ్ఞను జవదాటడానికి—అతనిమీద తిరగబడడానికి వీలుండదు.

తిరగబడితే?...అది జాతిద్రోహం అయిపోదూ?

మహారాష్ట్రంలో లోకమాన్యుని పదవి యిలాంటిది. బంగాళాలో దేశబంధువు దర్జా యిలాంటిది. సరిహద్దు రాష్ట్రంలో గఫార్ ఖాను స్థితి యిలాంటిది.

ఏడీ, మన కిలాంటి నాయకు డెక్కడ?

మనలో ఇలాంటి పని చెయ్యదగినవారు—చెయ్యడానికే పూనుకున్నవారు—కొంతవరకూ చెయ్యనే చేసినవారు—నిజంగా ఆంధ్రనాయకు లవుతారని అనిపించుకున్నవారు—కాదగినవారు—కావలసినవారు—తప్పకుండా అయితీరేవారు వైకుంఠపాళీలో పామునోట బడిన కాయలాగ కాంగ్రెస్సు సుడిగుండంలో పడి భృత్య వలయంలోకి గెంటివెయ్యబడ్డారు.

కిరీటమాంధాతలు కావలసినవారు ద్వారపాలకు లయిపోయారు.

కాంగ్రెస్సు ప్రణాళిక ననుసరించి రాష్ట్రానికొక సంఘం యేర్పడ్డది. దాని కధ్యక్షుడు, సెక్రటరీలు, కోశాధికారులు—బలగం అంతా యేర్పడాలి.

పావలా పట్టాదారు లందరూ ఆపదవులకు అర్హులే. విశిష్టత యేమీ అక్కర్లేదు. వుండినా అక్కడ లెక్కలోకి రాదు. సిమ్మోన్నతాలు గణన చెయ్యని కేన్వాసింగు, చివరికి దాక్షిణ్యం—వీటికి అక్కడ ప్రాముఖ్యం యేర్పడింది. ఎవరో వొకొక్కరు ఆపదవులు ఆక్రమించుకుంటున్నారు.

ఎందుకోసం?

ఉత్తరహిందూదేశాన్నుంచి వచ్చే శాసనాలను అందుకోడానికి. అంటే? గుజరాతీలో, హిందూస్థానీలో కూచో మంటే కూచోడానికి. నుంచోమంటే నుంచోడానికి.

పావుఘాత్రం భాగ్యాని కెవ రయితే యేం పోయిందీ? దీనికి విశిష్టత యెందుకూ? విశిష్టత వున్నచోట దీనికి సిద్ధపడడం యెలా జరుగుతుందీ?

దీని ఫలితం యేమిటంటే? ఒకరి యెక్కువ వొకరికి వుండదు. ఒకరి లక్ష్యం వొకరికి అవసరం లేదు. ఒకరి ఆధిక్యాన్నొకరంగీకరించరు. ఒకరి కొకరు ఆధిక్యం రాసివ్వనే రాసివ్వరు.

దీని కింతకీ కారణం, అందరిమీదా సిరంకుశమైన వొక వుంగరాల చెయ్యి వుండడం. ఆవుంగరాల చేతి అనుగ్రహం సంపాదించుకోగలిగితే గాజురాతికి జాతిరత్నంకంటే యెక్కువ విలవ వచ్చే సన్నివేశా లుండడం.

భావదాస్యంలో కూలిపోయినవారు ఒకరిని మించి వొకరు తరతమదశలకు వెళ్లిపోతారు.

"మనలో మనము కలహించుకొని ఒకరిపై ఒకరు తప్పు లెన్నుచునే విఫలుల మగుచున్నా" మని వగస్తున్నారే బాపినీడుగారు? అదిగో ఆకలహానికి ప్రేరకం ఆవుంగరాల చెయ్యి. దానికి అనువైన స్థలం ఆవుంగరాల చేతి సాన్నిధ్యం. అలా తప్పు లెన్నుకునే దౌర్భాగ్యదశకు అంకురం అక్కడ. అది పెరిగి మానుకట్టడానికి దోహదం దాని అనుగ్రహం.

మనలో ప్రముఖుల మనుకుంటూ వున్న వారందరూ ఆవుంగరాల చేతిదగ్గిర యీప్రదర్శనం చేస్తూనేవున్నారు.

ఆశ్చర్యం యేమిటీ? ఇలాంటి చిత్తవృత్తి పుట్టిన తరవాత యిక వొకర్ని వొకరు గౌరవించుకోవడం యెలా వస్తుందీ?

తెలుసుకో గలిగితే— తెలుసుకోదలచితే— ఇప్పటి కయినా భాగపడాలనే ఆవేదన పుడితే ఆంధ్రులలో వున్న గొప్ప లోపం యిదీ. దిద్దుకోవలసిన పొరపాటు ఇదీ.

ఎప్పటి కయినా తన దృష్టి ఆంధ్ర దేశపు సరిహద్దుల లోపలే వుంచుకోగలిగితేనే ఆంధ్రుడికి ముక్తి. అప్పుడే ఆంధ్రజాతికి పునర్వికాసం.

ఇంతెందుకూ?

ఆంధ్ర భాషా వాఙ్మయాలు భాగపడనివ్వండి. భారత విజ్ఞానం సంపన్నం కాకపోతే అడగండి. ఆంధ్రజాతి వొక్క తాటిమీదికి రానివ్వండి. భారతజాతి నరాలలో కొత్తరక్తం పురకలు వెయ్యకపోతే అడగండి. ఆంధ్రదేశం నవీనసాధనసామగ్రితో పరిపూర్ణం కానివ్వండి. భారతదేశం తన కాళ్లమీద తాను నిలవగలుగుతుందో, లేదో చూసుకోండి. ఆంధ్రుడు తన మాతృదేశానికి సంబంధించిన విషయాలే చక్కబెట్టుకోనివ్వండి. అది భారతదేశసేవ యెలా కాదో చెప్పండి.

విశుద్ధమైన సత్యం యిలా వుండగా— ఇంత వుజ్వలమై వుండగా ఇది గ్రహించలేకపోవడమూ, గుర్తించలేకపోవడమూ, అర్థంచేసుకోలేకపోవడమూ, ఇది కానేకా దనుకోవడమూ అవివేకం.

భారతదేశం— భారతజాతి అనేవి కవుల కల్పనలకు మాత్రమే సంబంధించినవి. వాటికి నామకల్పనమే సాధ్యమైనది కాని మూలనివృత్తి కాలేదు.

ఉన్న దల్లా ఆంధ్రదేశమూ, ఆంధ్రజాతీనీ. తమిళదేశమూ, తమిళజాతీనీ. మహారాష్ట్రదేశమూ, మహారాష్ట్రజాతీనీ. బంగాళాదేశమూ, బంగాళీజాతీనీ.

ఇంకా, ఇంకా యిలాంటివెన్నీ.

ఆంధ్రుల రక్తం వేరు. తమిళుల రక్తం వేరు. మహారాష్ట్రుల రక్తం వేరు. బంగాళీల— ఇతరుల రక్తం వేరు.

ఎప్పుడూ వీటికి పృథక్త్వమే కాని యేకత్వం లేదు. వేదకాలంలో— దానికి పూర్వం కూడా ఈ పృథక్త్వమే జాగృతమయినది. ఈపృథక్త్వమే వాంఛించబడినది. ఈపృథక్త్వమే పోషించబడ్డది.

ఈపృథక్త్వం చెక్కుచెదరకుండా వుండడానికే ప్రళయప్రతిమానాలైన మహాసంగ్రామాలు జరిగాయి.

అయితే, వీటికి సమరసభావం లేదా అంటే వున్నది.

ఈభిన్నదేశాల భౌతికసంబంధమే భారతదేశం. ఈభిన్నజాతుల ఐకమత్యమే భారతజాతి. ఈభిన్నవిజ్ఞానాల సంపుటీయే భారతీయవిజ్ఞానం.

ఈసత్యం గ్రహించే దాకా ఆంధ్రుడికి ముక్తి లేదు.

జిజ్ఞాస యెలాగా పుట్టనే పుట్టింది కనక, వార్ధావైపు నుంచి మళ్లించి, దృష్టిని అంతర్లీనం చేసుకుని, బాపినీడు గారు, కొంచెం వోపిక తెచ్చుకుని మరో అడుగు ముందుకి వేస్తారా?

జర్నలిస్టుల సభ

గుంటూరిలో ఆంధ్రరాష్ట్రపత్రికారచయితల మహాసభ జరిగింది.

నిజంగా యిలాంటి సభలు చాలా అవసరం.

దీనిని తలపెట్టి, శ్రమపడి, నిర్వహించినవారు జి. వి. పున్నయ్యశాస్త్రిగారని తెలుస్తున్నది.

ఆవశ్యకమైన దానిని గుర్తించి, కార్యరూపానికి తెచ్చి, గట్టెక్కించడం సామాన్యమైనది కాదు; కాని శాస్త్రిగారు ముఖ్యవిషయంలో సరియైన వివేచన కనపరచలేకపోయారు.

మన పబ్లిక్ ఇన్‌ఫర్మేషన్ మంత్రిగారు సమర్థులు కావచ్చు. ఈసభవిషయంలో వారికి సద్భావమున్నూ వుండవచ్చు. అయితే: ప్రభుత్వంలో వారు భాగస్వాములు. తద్వారా, వారు, ప్రజలకూ, పత్రికారచయితలకూ బాధ్యత వహించవలసినవారు, మన ఆంధ్రపత్రికారచయితలకు ప్రభుత్వంవారు కలిగిస్తూ వున్న సౌకర్యాలు చాలా తక్కువగా వున్నవి. నిర్బంధశాసనాలే యెక్కువగా వున్నవి; కాగా, యీసభవారి తీర్మానాలకు, వారున్ను గురికావలసివా రవుతున్నారు.

అలాంటివారిని సభోపక్రమణానికి పిలవడంలో యేమి ఔచిత్యం వున్నదీ ?

అమృతబజారుపత్రికకు భారతదేశం అంతటా మంచి ప్రచారమూ, గౌరవమూ వుండడం యెరుగుదుము. తదధిపతులూ, తత్సంపాదకులూ అయిన తుషారకాంతి ఘోషుగారున్ను బహుసమర్థులనీ, ఆచార్యపీఠం అధిష్ఠించతగినవారనీ యెరుగుదుము.

వారే కాదు, అందుకు తగినవారింకా భారతదేశంలో చాలామంది వున్నారు.

కాని, యీసభ మనకు మాత్రమే సంబంధించినది. మన పత్రికారచయితృవృత్తి ప్రారంభావస్థలో కూడా వున్నది. పత్రికారచయితల ప్రాప్యాలలో భారతదేశానికంతటికీ సర్వసామాన్యమైనవి కొన్ని వుండవచ్చు. కాని మనకే సంబంధించిన విషయాలు చాలా వున్నవి. అవి యితరులకు అవగాహన కావు. వాటిని ఇతరులు సమన్వయపరచలేరు. ౧౭౦౦ మొదలు పత్రికారచనలో ఆరితేరుతూ వున్న బంగాళీలు, మన మిప్పు డనుభవిస్తూ వున్న కష్టాలను ఎప్పుడో దాటేశారు. ఈతుషారకాంతి ఘోషుగారు పుట్టకపూర్వమే అవి అక్కడ అంతరించిపోయినవి. వారి మాతృభాషాపత్రికలు కూడా ప్రపంచంలో వున్న పెద్దపత్రికలకు గల గౌరవం పొందుతున్నవి. మన "యేకైకదినపత్రిక" కు మూడు వేలయినా చందాదారులు లేని పరిస్థితులను వారేమి చక్కచెయ్యగలరూ ? పత్రికలు జనాకర్షకంగా వుండేటట్టు చేసే వుపాయాలు వారు సూచించగలిగివుండవచ్చు ; కాని సంపన్నులు కూడా యితర్లను దేవురించి పుచ్చుకుని పత్రికలు చదివే మనవారి చిత్తవృత్తి వారికేమి బోధపడుతుందీ ? దానికి వారేమి విరుగుడు చెప్పగలరూ ?

పైగా, మన పత్రికారచయితలలో—మన పత్రికాధిపతులలో—మన పత్రికాసంపాదకులలో ఈసభకు అధ్యక్షత వహించతగినవారొక్కరూ లేనే లేరా ?

ఈతుషారకాంతిఘోషుగారే బంగాళీపత్రికారచయితల మహాసభ జరిగించడం తటస్థపడితే వంగేతరుణ్ణి అధ్యక్షతకు పిలుస్తారా ?

ఉన్నంతలో మనవారినే మనము గౌరవించుకోవాలనే, అభిమానం పాటించని యీసభానిర్వాహకులు రాష్ట్రీయపత్రికారచయితల సభను సమావేశపరిచి యేమి సాధించగలరూ ?

సభలో చాలా తీర్మానాలు చెయ్యబడినవి. నిర్బంధ శాసనాల పేరు చెప్పీ, జీతాలను గురించీ, విలేఖకులకు ముట్టవలసిన ప్రతిఫలాలనుగురించీ, వారికి చెయ్యవలసిన సౌకర్యాలను గురించీ చాలా వివరంగా తీర్మానాలు చేశారు. అయితే, మన పత్రికావిలేఖకులు తమ విధులను సరిగా గుర్తించి, చక్కగా నిర్వహించుకుంటున్నారా ? సంపాదకులలో అవసరమైన విషయాలు క్షుణ్ణంగా తెలిసినవారెందరున్నారు ? ఈవుభయులూ ప్రజల పరిస్థితులనూ, అక్కరలనూ, జాతిభవిష్యత్తునూ యేమాత్రం గుర్తిస్తున్నారు ? ఇవి యీసభలో రావలసినవి కావూ ?

ఇది ప్రథమప్రయత్నం కనక, అనుకున్న వన్నీ నెరవేర్చడానికి సావకాశం లేకపోవచ్చు ; కాని ఆ అనుకోవడం అయినా సరిగా జరిగిందా ?

స్నేహం చూసి లొంగిపోకుండా, విరోధం చూసి వుద్రిక్తులు కాకుండా నిష్పక్షపాతంగా ప్రవర్తించవలసిన పత్రికారచయితల సభ యిలా పూర్తికావడం ప్రశంసాపాత్రం కాదు. కోరతగ్గదీ కాదు.

ఇలాంటి సభలకు, మన దేశంలో, యిది మొదటిది అవుతున్నదే ; గాని అందు కీసమావేశం అనురూపంగా లేదు.

పత్రికారచయితల మహాసభ—ముఖ్యంగా ఆంధ్రరాష్ట్రపత్రికారచయితల మహాసభ జరగవలసిన పద్ధతి యిది కానేకాదు.

చీరాల కాల్పులు

ఇవి జరగడం న్యాయంగానే వున్నదని జస్టిస్ హార్విల్ గారు తీర్పుచెప్పారు. కాంగ్రెస్సుమంత్రులు సర్వాత్మనా వారితో యేకీభవించారు.

మళ్లీ మరికొంత సాక్ష్యం పుచ్చుకుని పునరాలోచన

చెయ్యవలసిన అవసరం సుతరామూ లేదనిన్నీ మంత్రులు ఖండితంగా చెప్పేశారు.

ఒకడా యిద్దరా? మంత్రులు పదిమంది వున్నారు. వారందరికీ తలొక కార్యదర్శీ వున్నారు. ఇందరికీ సంబంధించినది కాని యిది యే వొకరిద్దరో చేసిన ప్రకటన కాదు. హార్విల్‌గారి విచారణ తప్పుగా వుంటే ఏకకాలంలో యింతమంది పొరపాటు పడతారా?

కాంగ్రెస్సువర్కింగు కమిటీ తప్పు చెయ్య దన్నారు నెహ్రూగారు. వర్కింగుకమిటీసభ్యులకంటే అధికసంఖ్యాకంగా వున్న మన మంత్రిమండలిమాత్రం యెలా తప్పు చేస్తుందీ?

ఇది యిలా వుండగా, బొంబాయి మంత్రులు, ఆరాజధానిలో జరిగిన కాల్పులు సమర్థించడం తప్పు కానప్పుడు, మద్రాసుమంత్రులు చీరాల కాల్పులు సమర్థించడం మాత్రం యెలా తప్పవుతుందీ?

బొంబాయిలో లాఆర్డరులను చూసేమంత్రి, హిందీని పురస్కరించుకుని దక్షిణదేశభాషలను చంపేసే ప్రయత్నంలో గాంధిగారికి కుడిభుజమై వున్న మున్షీగారు. ఇక్కడి లా ఆర్డరులను చూసేవారు సాక్షాత్తూ గాంధిగారి వియ్యంకులే. ఇక వీరి మాటలు ఎలా పొల్లు అవుతాయీ?

కాంగ్రెస్సుమంత్రులు అచ్చంగా జస్టిస్‌మంత్రుల అడుగుజాడలు అనుసరించే నడుచుకోవడం చాలా బాగుంది.

అయితే ఒక్క భేదం మాత్రం వున్నది.

ప్రభుత్వం వ్యక్తుల యిష్టానిష్టాలను బట్టి నడవడం లేదు. దానికి కొన్ని కచ్చితమైన నిబంధన లున్నవి. ఏపక్షం ప్రభుత్వం చేసినా ఆనిబంధనల ననుసరించవలసిందే. ఎవ రధికారంలోవుంటే వారు, తమవారికి కొన్ని వుద్యోగా లిచ్చుకోడాని కవకాశాలుంటే వుండవచ్చు; జస్టిస్సువారి కయినా, కాంగ్రెస్సువారి కయినా యిక అక్కడికి వెళ్లాక వొకటే దారి.

కనకనే—పరిపాలనకు సంబంధించిన పరిజ్ఞానమూ, అనుభవమూ వున్నవారు కనకనే జస్టిస్సువారు ఈసందర్భంలో అనవసరప్రసంగాలు చెయ్యకుండా వూరుకున్నారు.

ఇప్పుడు జస్టిస్సువారే అధికారంలో వుండి, యీఅల్లరులున్నూ జరిగివుండి, చివరికి యిలాంటి నిర్ణయమూ అంగీకరించడమూ జరిగివుంటే కాంగ్రెస్సువారికి రణగోల చేసెయ్యకపోవుదురా?

ఆపని, వారు, బయట వున్నప్పుడెన్నిమాట్లు చెయ్యలేదు?

ఒక క్రమాన్ని అనుసరించవలసిన విధీ, బ్రహ్మాండమైన బాధ్యతా యేర్పడింది కదా, యిప్పుడు వారు మరొక విధంగా చెయ్యడం యేలా సాధ్యపడుతుందీ?

"ప్రజానుకూల మగు ప్రభుత్వ మధికారములో నుండగా కాల్పులు కాల్చెదరా? ఈబెదరింపు లన్నియు వట్టివే యను భావముతో ఆగుంపు ఉండియుండవచ్చును" అన్నారు మంత్రులు.

ఈవ్యవహారాని కంతటికీ యిది కొలికిపూస.

కాంగ్రెస్సువారు ప్రభుత్వం చేస్తూ వుండడమూ, కార్మికుల కోసం ప్రత్యేకంగా వొక మంత్రి యేర్పడి వుండడమూ, కాంగ్రెస్సుకే సంబంధించిన వొక జిల్లా నాయకుడు ఆగుంపును నడుపుతూ వుండడమూ—ఇంత బాదరాయణసంబంధం వున్నప్పుడు మంత్రులు అలా అనడంలో అసందర్భం యేమీ లేదు.

అయితే, మంత్రు లిలా అన్నారు కదా, కార్మికమంత్రి, రేపు కాల్పులు జరుగుతా యనగా యివాళే చీరాల విడిచి వెళ్లారు గదా, అక్కడ వున్నప్పుడు వారూ, కార్మికనాయకులైన మల్లాది యజ్ఞనారాయణగారూ కలుసుకుని మాట్లాడుకున్నారా?

మంత్రిపదవి లభించకపూర్వం, ఆనరబుల్ గిరిమహాశయులు అనేకస్థలాలలో కార్మికులచేత సమ్మెలు కట్టించారు కదా, బ్రహ్మాండమైన సమ్మెలు నడిపించారు గదా, ఆసమ్మెలను పురస్కరించుకుని ప్రభుత్వాలను చాలా తీవ్రంగా విమర్శించే వున్నారు కదా, ఇతరపక్షాలకు సంబంధించిన ఆప్రభుత్వనిర్వాహకులు తమ చెప్పుచేతలలో వున్న కార్మికులమీద యెప్పుడూ తుపాకీకాల్పులు జరిగించివుండకపోవడం గుర్తించారా?

ఏది యేమయినా యీ సమ్మె, యీ కాల్పులూ కూడా కాంగ్రెస్సుకే సంబంధించిన ఆంతరంగిక విషయా లయినవి.

మంత్రులు, కాల్పులు ధర్మ మైనవే అంటున్నారు. యజ్ఞనారాయణగారూ, వెంకటప్పయ్య పంతులుగారూ అధర్మ మైన వంటున్నారు. కార్మికమంత్రి మౌనం వహించారు.

దీని ఆంతర్యం యేమిటో దుర్భేద్యంగా వుంది. ఏమి చెప్పడానికీ వీలు లేకుండా వున్నది.

కాంగ్రెస్సు—మస్లిమ్‌లీగు

“ దేశములో హిందూరాజ్యమును స్థాపించు సంకల్పము లన్నియు వదలివేయబడవలెను. మహమ్మదీయు లొకరి క్రింద నుండరు. వారిలో జీవ మున్నంతకాలము వారు లొంగరు. కాంగ్రెస్సుతో గాని యితరసంస్థలతో గాని మస్లిమ్‌లీగు సమానప్రతిపత్తి కావలె నని కోరుచున్నది. మహమ్మదీయుల ఆర్థికసాంఘిక రాజకీయహక్కులను సాధించుటకు మనవారి నందరిని కలియదీసుకొనవలెను. మహమ్మదీయుల దారిద్ర్యమును, కష్టములను తొలగించుటకు మనము ప్రయత్నింపవలెను. మనము బాగుండుటయు, ఇతరులు గూడ బాగు పడుటయు నాకు ఇష్టము. ఆర్థిక రాజకీయములలో ఒడంబడిక నాకు పరమసమ్మతము. కాని, కాంగ్రెస్సువర్కింగు కమిటీవారి యుత్తరువులకు మనము లొంగజాలము......నిరంకుశత్వమును, ఒక వర్గమువారి పరిపాలనమును లీ గెన్నటికిని సహింపదు. కాంగ్రెస్సు ప్రస్తుతపద్ధతుల నవలంబించుట గొప్ప పొరపాటు ”

కలకత్తా మహమ్మదాలీ పార్కులో జరిగిన అఖిలభారతమస్లిమ్ లీగు ప్రత్యేకసమావేశంలో, అధ్యక్షు లయిన జిన్నాగారు మహమ్మదీయులకు ఇలా ఉద్బోధించారు.

మస్లిమ్‌లీగంటే సుమారు ఏడుకోట్ల మహమ్మదీయులకు సంబంధించిన మహాసంస్థ. జిన్నాగా రంటే దానికి భౌతికరూపం.

జిన్నాగారు, తమకు, నాయకత్వం కోరి ఆమహాసంస్థను నడపడం లేదు. మస్లింజాతి నన్నీ వారిని గుడ్డిగా అనుసరించడం లేదు.

మస్లిమ్‌లీగు ఇస్లాముకు పట్టుగొమ్మ అనీ, జిన్నాగారు మస్లిములకు శాంతిదూత అనీ, మహమ్మదీయులు చక్కగా—పూర్తిగా గుర్తించారు. రోజారోజా ఆమహాసంస్థ బలపడుతున్నది. తన్నిర్మాత అయిన జిన్నాగారున్ను దుర్నిరీక్ష్యులు అవుతున్నారు.

ఇది కాంగ్రెస్సుకి దుస్సహంగా వున్నది. అయినా—యిది అనివార్య మైన విషయం.

ఆదిలో, యీదేశం మనది. తరవాత మహమ్మదీయులు వచ్చారు. రాజ్యాధికారం వశపరుచుకున్నారు. హిందూదేశం యెప్పుడూ యెరగని యేకచ్ఛత్రాధిపత్యం నిర్వహించారు వారు.

కాని అంతా తల్లకిందు లయిపోయింది. వారి ఆక్రమణలో మన మేమయినామో, ఆంగ్లేయుల ఆక్రమణలో వారున్నూ అదే అయినారు.

ఇది యథార్థ మైన పూర్వచరిత్ర.

వెయ్యిసంవత్సరాల కిందటే బానిసలం అయిపోయిన మనమే స్వరాజ్యం కావా లని కోరేటప్పుడు, నూరు సంవత్సరాల కిందటి దాకా ప్రభుత్వం చేసిన మహమ్మదీయులకు ఆవాంఛ లే దనుకోవడం బుద్ధి తక్కువ.

ఇక వున్న దల్లా యేమి టంటే?

మహమ్మదీయులకు మనకి కంటే విలక్షణ మైన ప్రజ్ఞ వుండినది. అంచేతనే వా రీదేశం ఆక్రమించుకోగలిగారు. మనకి కంటేనూ, మహమ్మదీయులకు కంటేనూ విలక్షణ మైన ప్రజ్ఞ గలవారు ఆంగ్లేయులు. అంచేతనే వారి యెదట మహమ్మదీయులు నిలవలేకపోయారు.

అంటే యేమన్న మాటా?

ఇవాళ మన సంఘంలోనూ, మహమ్మదీయసంఘంలోనూ తొలగించుకోవలసిన కుళ్లు చాలా పేరుకుని వున్నది. అది పోయి కొత్త జీవనవిధానమూ, కొత్త సంప్రదాయాలూ యేర్పడే దాకా మనమూ, మహమ్మదీయులూ కూడా జీవచ్ఛవా లయిపోయి వుండవలసిందే.

ఇది తెలుసుకోగలగడంవల్లనే జిన్నాగారు, మతము పేరిట మహమ్మదీయులను ఏకం చేస్తున్నారు. ఆసంఘాన్ని సమూలం సంస్కరిస్తున్నారు.

ఇదిన్నీ తెలవడంవల్లనే భాయి పరమానందు ప్రభృతులు మతం పేరిట మనల్నందర్నీ యేకం చెయ్యడానికి పూనుకున్నారు. మన సంఘాన్ని ఆమూలాగ్రంగా సంస్కరించబూనుకున్నారు.

ఇలాగ, ఈరెండు ప్రధానసంఘాలూ భిన్నదృక్పథాలతో దృఢపడితే సంఘర్షణ రాకుండా వుంటుందా అంటే, అది, దుర్బలంగానే వున్న యీరోజున మాత్రం తప్పిందా ?

ఇక్కడ ముఖ్యంగా తెలుసుకోవలసిం దేమిటంటే ?

ఈదేశంలో, మనల్ని కాదని మహమ్మదీయులూ అధికారం ఆక్రమించుకోలేరు. వారిని కాదని మనమూ ఆక్రమించుకోలేము. అంటే యిక, యిక్కడ, కేవల హిందూరాజ్యమూ యేర్పడదు. కేవల మహమ్మదీయరాజ్యమూ యేర్పడదు. ఇంగ్లీషువారున్నూ ఆబాలగోపాలమూ వోడయెక్కి వెళ్లిపోరు.

ఇది తెలవక కాంగ్రెస్సేమిటో అర్థం లేని కలలు కల్పించుకుంటున్నది. అంచేతనే, అది, అటు మస్లిమ్‌లీగునూ, ఇటు హిందూమహాసభనూ కూడా గర్హిస్తూ తన ప్రాజాపత్యం నిలవా లని తంటాలుపడుతున్నది.

కాని, మనదేశంలో, ప్రస్తుతం బలపడవలసినవి హిందూమహాసభా మస్లిమ్‌లీగూ—ఇలాంటివి కాని, కాంగ్రెస్సువంటి శుష్కరాజకీయసంస్థలు కావు.

ఇటు ముస్లిమ్‌లీగూ, అటు హిందూమహాసభా పూర్తిగా బలపడే టప్పటికి మనకూ ముస్లిములకూ కూడా ఏకకాలంలోనే "కలిస్తేగాని లాభం లే"దనే పరమార్థం గోచరిస్తుంది.

ఆరోజు వచ్చేదాకా వొకరియెడల వొకరికి గౌరవభావమూ, వొక రంటే వొకరికి లక్ష్యమూ యేర్పడవు.

ఇప్పుడు ?

మన సంఖ్యాధిక్యాన్ని చూసి వారి కనుమానం. వారి ధైర్య సాహసాలు చూసి మన కనుమానం.

ఉభయసంఘాలలోనూ కూడా అనవసరవిషయాలకు ప్రాధాన్యం యిచ్చి మహాఫలాలను కాల రాసేసుకునే అజ్ఞానం పేరుకుని వున్నది.

ఇది పోవా లంటే కాంగ్రెస్సువల్ల యేమీ కాదు. అటు జిన్నా గారి పూనికే తగినది. ఇటు పరమానందు గారి ప్రయత్నమే సరియైనది.

కాంగ్రెస్సు ఎందునా పొందని సంస్థ.

అది ముస్లిమ్‌లీగును నిరసించడం తలకు మించిన పని. స్వశక్తి తెలవని ప్రలాపం.

కాంగ్రెస్సు యీదేశంలో యెవరికీ ప్రతినిధి సంస్థ కాదు. ఎవరూ కా మనుకునే సంశయాత్ములు మాత్రమే చేరవలసిన దది.

ఈదేశంలో అజ్ఞానం పోయిన కొద్దీ అది దిగజారుతుంది.

దానికి మంచి భవిష్యత్తు లేదు.

కాంగ్రెస్సా, ఆంధ్రరాష్ట్రమా ?

"ఎంతైనను బొంబాయి తీర్మానము ముందు మద్రాసు తీర్మానము ఆంధ్రులకు కొంత ఆందోళనను కలుగజేయు ననుటకు సందియము లేదు."

౯-౪-౩౮ ఆంధ్రపత్రిక

అదీ మాట.

ఎంతగా సమాధానం చెప్పుకున్నా చివరికీ ముక్తాయింపు తప్పింది కాదు.

అవును మరి. ఆత్మీయు డయినా వంచన చేస్తే యెంత సద్దుకోబోయినా అది కోల్పించక మానదు.

ఆంధ్రపత్రికకు ధన్యవాదాలు నివేదించుకుంటున్నాము.

ఆంధ్రరాష్ట్రనిర్మాణం కలలోవార్త అని నిశ్చయం చేసుకోవచ్చు. అధమం కాంగ్రెస్సు అధికారంలో వున్నంత కాలం అయినా అప్రశ్న అణగారిపోతుం దని దృఢంగా స్థిరపరుచుకోవచ్చు.

మన వెంకటప్పయ్యపంతులుగారు పూర్తిగా మోసపోయారు. సిద్ధాంతానికి మర్మాఘాతం సంభవించనిచ్చారు. కాంగ్రెస్సాంధ్రుల బండారం బయటపెట్టారు.

కాని జాతి వుండిన పరిస్థితులు ప్రజలకు చక్కగా బోధపడే పరిస్థితులు సమకూర్చారు. మొలలోతు దుఃఖంలో యిది మోకాటిలోతు సంతోషం.

మా ఆంధ్రసోదరుల కిప్పు డొక్కటే ప్రశ్న.

మనకు ఆంధ్రరాష్ట్రం కావాలా ? కావలసి వుంటే ఆంధ్రులైనవా డొక్కడూ కాంగ్రెస్సులో వుండకూడదు.

ఆంధ్రదేశంలో కాంగ్రెస్సు అనే రాజకీయపక్షం వుండకూడదు. కాంగ్రెస్సు కావాలా ? అయితే ఆంధ్రరాష్ట్రంకోసం ఆశపడకూడదు.

మన కిప్పుడు కాంగ్రెస్సంటే గాఢాంధకారం. ఆంధ్రరాష్ట్రం అంటే జ్యోతిర్మండలం.

పదో ఆదిమాంధ్ర మహాసభ

ఇది యేలూరిలో జరిగింది. ఆహ్వానసంఘాధ్యక్షులు రాయుడు గంగయ్యగారు. మహాసభాధ్యక్షులు ఉండ్రు సుబ్బారావుగారు. ఆది ద్రావిడమంత్రి మునిసామిపిళ్లెగారూ, వారి కార్యదర్శి వరదాచారిగారూ, మాగంటి బాపినీడుగారూ మరికొందరు కాంగ్రెస్సు ప్రముఖులూ సభ నలంకరించారు. ఆదిమాంధ్ర ఎం. ఎల్. ఏలు కూడా ముగ్గురు వచ్చి వుండినారు.

అందరూ కాంగ్రెస్సుమీద పూలవాన కురుస్తుం దని ఆశించారు ; కాని ఫిరంగిగుళ్లవాన మొత్తి మొత్తి విడిచిపెట్టింది.

ధోరణి అంతా అంబేద్కరుగారి అడుగుజాడల్లో కనపడింది. "ఆదిమాంధ్రులు హిందువులు కారు. అది ప్రత్యేకజాతి. ప్రత్యేక మతము. ప్రభుత్వమువా రికముందు నిమ్నజాతీయులను మహమ్మదీయులను వలెనే ప్రత్యేకజాతిగ పరిగణించి వారి జనసంఖ్య ననుసరించి వారికి భాగము పెట్టవలె" నంటూ సాము రామమూర్తిగారు తీర్మానం ప్రతిపాదించారు. దానిమీద వారు చేసిన వ్యాఖ్యానం నిప్పులవానను మించినది.

ఆదిమాంధ్రు లంటే కాంగ్రెస్సు చూపిస్తూ వున్న కపటప్రేమ అంతా ఆదిమాంధ్రులకు తెలిసిపోయింది. కాంగ్రెస్సంటే ఆదిమాంధ్రులకు పూర్తిగా వెగటు పుట్టిం దని, కాంగ్రెస్సు ప్రముఖులకున్నూ తెలిసిపోయింది.

ఇదంతా తాళుకోలేక, తెల్లపోయి, కాంగ్రెస్సుప్రముఖులు సగంలో లేచిపోయారు.

ఇదీ యీసభలో జరిగిన విశేషం.

ఆదిమాంధ్రుల కున్నదో కలిగివుండవలసిన వివేకం యిది. ఏమాత్రం యోచనాశక్తి కలవారి కయినా తనకి మెజారిటీ తక్కడం కోసమే కాంగ్రెస్సు, ఆదిమాంధ్రులను మభ్యపెట్టి చేరదీస్తున్నదని బోధపడగలదు.

కాంగ్రెస్సు కేవలమూ రాజకీయపక్షం. ఇతరపక్షా లనేకాలు దానిని తరుముతున్నవి. ముస్లిమ్‌లీగు దానికి తలప్రాణం తోకకు తెస్తున్నది. అంచేత దానికి తన రాజకీయోద్దేశాలు నెరవేర్చుకోడానికి జనస్తోమకు కావాలి.

ఆదిమాంధ్రులు ప్రపంచం అంతటిలోనూ పరమదరిద్రులై వున్నారు. మానవత్వం కొరవడి వున్నారు. పశువుల స్థితి కంటే వారు

హీనస్థితిలో వున్నారు. అంచేత వారికి ఆర్థికంగానూ, సాంఘికంగానూ వుద్ధారణ కావాలి.

ఈదృష్టి కాంగ్రెసువారికి లేదు. ఉండడానికి వీలులేదు. దాని స్థితే అస్తవ్యస్తంగా వున్నది. మన రాజధానిలో కాంగ్రెస్సు అరవల చేతిలో వున్నది. అది మన ఆంధ్రులకు వినాశకంగా వున్నది. కాంగ్రెస్సు నియంతలైన గాంధిపటేలునెహ్రూగార్లే పట్టుపట్టి యీపరిస్థితులు కల్పించారు.

"పురమే లేనిది అంతఃపురమా" అన్నట్లు దరిమిలాఆంధ్రులకే లేని గతి ఆదిమాంధ్రుల కెలా వుంటుందీ కాంగ్రెస్సులోనూ ?

జనసంఖ్యలో రమారమీ నాలుగోవంతున్న ఆదిమాంధ్రులను పామునోటికప్పలై వున్న కాంగ్రెస్సాంధ్రు లేమి వుద్ధరించగలరూ ?

అసలు, వారి, కావుద్దేశాలే లేనప్పుడిక చెప్పవలసిం దేమి వున్నదీ ?

ఇప్పుడయినా ఆదిమాంధ్రులు పెరమెప్పులకు దూరంగా వుండడం అవసరం. తమ భవిష్యత్తు వుజ్వలంగా వుండాలంటే అది తమకు స్వాయత్త మని గ్రహించడం చాలా జరూరు. మొట్టమొదట కాంగ్రెస్సుని "దూరంగా వుండు" అనడం చాలా అవసరం.

పుస్తక సమీక్ష

మధుకీల

ఇది శ్రీయుత మల్లవరపు విశ్వేశ్వరరావుగారు రచించిన ఖండకావ్యాల సంపుటం. నవ్యసాహిత్యపరిషత్ప్రచురణం. అనేకులు నవకవులవలెనే జీవితానుభవాల్ని వడకట్టేరు విశ్వేశ్వరరావుగారు కావ్యాలలోకి. జీవితం ఎవరికిగాని సుఖదుఃఖమయం. జనసామాన్యం కోరేది సుఖం. కొద్దిపాటి సుఖం లభించగానే తృప్తిపడి కులాసాగా కాలం గడిపేవాళ్లే జనంలో మహాధిక మూడుపాళ్లు. జిజ్ఞాసువులకు మాత్రం దుఃఖం మిళితంగాని సుఖం, మిరియంలేని పానకం లాగ రుచించదు. మనిషిని తృప్తిపరిచేసి, ఒకమూల కూర్చోబెట్టే 'కలతలేనిసుఖం' చావువంటిదే అని నమ్మి కలత, పరిశ్రమ, ప్రయత్నం ఉన్న కాలాన్నే తమ జీవితానికి ఉచ్చదశ అని నమ్మేవాళ్లు ఉన్నారు. విశ్వేశ్వరరావుగారు మొదట 'మధుకీల' లో వ్రాసిన ఆవాహన ఈమాటకి ఉపపత్తిని చూపుతుంది. పెద్దపులిని పెంచేవాడికి దాని క్రౌర్యంలో విశ్వాసము గోచరించేటట్లు విశ్వేశ్వరరావుగారికి జీవితహాలాహలజ్వాల అమృతార్ద్రమని తెలుసును. ఈ పుస్తకమంతటిలోనూ స్థూలదృష్టికి గోచరించేది హాలాహలజ్వాలే. కవికిగల ఆశ, అతన్ని ముందుకు నడిపించిన ప్రేమ, దీనిలోని అమృతము.

ఈయన కవనంలో కొత్తగా తయారైన కత్తికిగల పదును ఉన్నది. చికిలిపని, నగిషీ వీరికి పరిచితాలు కావు. కొలిమిలో కాల్చి పైకి తీసిన రకం వీరిభాష. అనుభవం నలుపుతుంది గాని సంస్కారము తీర్చిదిద్దదు. అందువల్ల బండి దారికిలాగ ఒడుదుడుకులుంటాయి. తీర్చి దిద్దే యత్నం హీనము కాబట్టి పదముల కూర్పులోని చిత్రగతి సౌందర్యము వ్యర్థమైపోతాయి. ఈ 'మధుకీల' లో నుంచి చివరకు పొగలిగే సహృదయుని రసికత "దాహా" మని అరుస్తుంది మహోత్తర పిపాసతో.

ఈయన రచనాసాంప్రదాయం ఒకర్ని అనుసరించేది కాదు. తూచిచూచి, సర్ది, చెక్కి, మెరుగుపెట్టడం ఈయనచేసే పనికాదు. అందువల్ల ఒకవిధమైన నగ్నత కనిపిస్తుంది కవితలో. ఉపసరాజు అప్పారావు రచన కూడా ఈరకమే. పద్యాలు పాదమట్టుకు వచనంలో వ్రాస్తే బాగుండు ననిపిస్తూంటాయి.

ఆధునికుల రచనలలో ఇదేలోటని భావుకు లంటారు కవికి హృదయం మట్టుకుంటే చాలదు. మెదడు కావాలి. భావనమట్టుకుంటే చాలదు, భాషాసంస్కారం ఉండాలి. లేకపోతే యతులూ ప్రాసలూ మాత్రం కనబడతాయి ఎత్తుగా.

వెల 1—0—0 నవ్యసాహిత్య పరిషత్తు—గుంటూరు

—రసపిపాసి

రత్నప్రభ

ఏ. యస్. పి. అయ్యరు M. A; I. C. S. గారి Mother's Sacrifice అనే ఆంగ్లనాటకానికి సర్వా వెంకటశేషయ్యగారి అనువాదము. క్రౌనుసైజు 91 పేజీలు, మంచిఅచ్చు. వావిళ్లరామస్వామిశాస్త్రులు అండుసన్సువారిచే ప్రకటితము. వెల రు 0-6-0.

ఉత్తరహిందూస్థానంలో 400 సం॥రముల కిందట జరిగినకథ ఇది. చిత్తూరు యువరాజు ఉదయసింహుణ్ని వనవీరుడు హత్యచేయాలని ప్రయత్నించేటప్పుడు, వనవీరుడి కోపాగ్నికి తనకుమారుడగు అమరుణ్ని ఆహుతిగా అర్పించి, తన్నుపోషించిన రాజవంశాన్ని నిలబెట్టి అజరామరమగు కీర్తిని సంపాదించిన 'పన్నా' అనే స్వామిభక్తి పరాయణురాలి నిరుపమానత్యాగము ఇందులోని ప్రధానాంశము.

విక్రమజిత్తు దుష్టచేష్టలతోనూ, వాటిఫలితంగా అతని హత్యాప్రయత్నాలతోనూ మొదటి అంకము నిండిపోయింది. దాదిచే సంరక్షింపబడిన తరవాత ఉదయసింహుని వృత్తాంతంతో మూడవ అంకము పూర్తిగా ఉంది. ఈ రెండు అంకాలమధ్యా చిక్కిపోయి, ముఖ్యాంశమగు 'పన్నా' త్యాగాన్ని వర్ణించే రెండవ అంకము తగినంత ప్రాధాన్యం పొందలేకపోయింది. అంతఃపురంలో వనవీరుడును, పన్నాయును సమావేశమైన విషాదఘట్టమును, టూకీగా దాటిపోవడం చేత 'పన్నా' కి అన్యాయం జరిగిపోయింది. చదువరికి కూడా శరీరాన్ని గగుర్పొడిపించే విషాదభావాలు కలగలేదు.

నాటి చిత్తూరుసంస్థాన పరిస్థితుల్ని ప్రథమాంకంలో క్లుప్తంగా కళ్లయెదుట బెట్టి, త్యాగధనురాలగు పన్నాస్వామిభక్తిని ద్వితీయాంకంలో ఇంకా ఎక్కువగా ప్రకాశింపజేసి, తృతీయాంకాన్ని కేవలం విడిచిపెట్టేయడం ఇంతకంటె ఎక్కువ మంచి యేర్పాటనిపిస్తుంది.

భాష కలగలుపుగా ఉంది. ఉత్తమపాత్రలచేత గ్రాంధికమూ, సామాన్యపాత్రలచేత వ్యావహారికమూ పలికించే అభిప్రాయం అనువాదకుల కున్నట్లు కనబడుతూంది కాని అల్లాచూసినా భాషకి పైని చెప్పిన దోషం తప్పలేదు.

శైలి ధారాళంగానూ, సాధ్యమైనంతవరకు స్వేచ్ఛగానూ ఉంది. చరిత్రాత్మకమైన ఈ కథ చదవతగినది మాత్రం అవును.

కా॥ వేం॥ రా॥

హిందీ ముప్పు తెచ్చి పెడుతుంది

"ప్రతివారి మతము, భాష, విజ్ఞానమును రక్షించెదమని కాంగ్రెస్సు వారు గావించిన ప్రకటనలును, ప్రధానవాక్కుల విషయమై కావించిన తీర్మానములును కాగితములమీద నున్న తీర్మానములే గాని మలులోనికి వచ్చునవి కావు......హిందీని వారు నిర్బంధముగ నేర్పరుచుటకు ప్రయత్నించుచున్నారు. ఇందువలన ఉరుదూవ్యాపకమునకు ప్రతిబంధకము తప్పక కలుగును. సంస్కృతవాఙ్మయముతోడను, సంస్కృత ఆశయములతోడను నిండియున్న హిందీభాషను మహమ్మదీయబాలురు తప్పక చదువవలసియుండును."

కలకత్తా సభలో, ఇది, మహమ్మదీయులకు జిన్నాగారి ఉపదేశం.

ఏం, హిందీ వురుదూ వొకటే అంటున్నారే గాంధిగారూ, వారి కుడిభుజాలూను! ఇదేమిటి!

అంతా వంచన. కాంగ్రెస్సాంధ్రులు ఇది గ్రహించగల పరిస్థితులలో లేరు. వారు గ్రహించే హక్కు పోగొట్టుకున్నారు.

మహమ్మదీయులు ఎప్పుడూ హిందీని అంగీకరించరు. అంగీకరించడం మంచిది కాదు. భాష నేర్చుకోడం యెవరికీ కష్టం కాదు. అంచేత, వారు, కేవలసంస్కృతభాషను ద్వేషించరు.

ఇక వున్న దల్లా యేమిటంటే?

౧ ఉర్దూ, హిందీ వొకటి కావు. రెండింటికీ చాలా భేదం వున్నది. ఉర్దూ నిన్నటి దాకా ఏకచ్ఛత్రాధిపతుల భాష. ఆంగ్లేయ ప్రభువుల నిర్ణయం ప్రకారం, అది, యిప్పుడు హిందూదేశం అంతటికీ సామాన్యభాషగానే వున్నది. సామాన్యభాషగానే చెలామణీ అవుతున్నది. అది వారి మాతృభాష.

౨ సంస్కృతభాష మంచిదే. మధుర మైనదే; కాని అందులో వున్న వాఙ్మయం అంతా ప్రతీ యిద్దరు మనుష్యులనూ విడతీస్తుంది. రక్తం పిరచేసి, నరాలు పీకేసి శవాలనున్ను చేస్తుంది. దీనికి నిదర్శనం మనమే. శాశ్వతమైన మన యీ బానిసతనానికి ఆర్యుల పురాణవాఙ్మయమూ, అధ్యాత్మిక భావాలూ మూలకారణాలు. ఇది మహమ్మదీయులకు తెలుసు. "సంస్కృతవాఙ్మయముతోడను, సంస్కృత ఆశయములతోడను నిండియున్న హిందీ" అనడంలో స్పష్టంగా జిన్నాగారి వుద్దేశం యిదే. హిందీభాషా, తాతాచార్ల గారి ముద్రలాగ తద్వారా హిందూవాఙ్మయపరిజ్ఞానమూ సంపాదించుకోవడం తప్పక పోతే మహమ్మదీయులు కూడా మనలాగే తయారవుతారు.

అంచేతనే మహమ్మదీయు లెంతమాత్రమూ హిందీని అంగీకరించరు. మన భాషలను చంపేసి, యీలోపుగా, హిందీని మనకి మాతృభాషగా చెయ్యడమే గాంధిగారి దీక్ష. ఇదే కాంగ్రెస్సు ధర్మోపదేశం. ఈవిధంగా ఆధిక్యం వస్తే ఉర్దూను సులభంగా పడగొట్టవచ్చు నని గాంధిగారి వుద్దేశం. ఉరుదూ హిందీ పోటీలో—సంకులసమరంలో హిందీకి విజయం కలిగించడానికి మన భాషలను చంపెయ్యబోతున్నారు గాంధిగారు.

ధిక్! ఇది మనకి పరాభవం. మనకు అవమానం. మనకు హేళన. సవాలు.

(౧౧౭ వ పేజీ తరువాయి)

మన పంతులుగారి వంటి మహోదారుల జీవితలక్షణా లనుసంధించే, వ్యాసుడు, తన పురాణాలలో వుత్తమపాత్రల నన్నిటినీ సృష్టించుకున్నాడు. ఆకల్పితపాత్రలనే మనం పురాణపురుషు లని కీర్తించుకుంటున్నాం.

వాల్మీకి రామాయణం రచించాడు. వ్యాసుడు భారతభాగవతాలు రచించాడు. కాళిదాసు రఘువంశం రచించాడు. పూర్తిగా తరించారు. ఇప్పుడు మనలో మహాకవు లనేవా రుంటే "కాశీనాథం" రచించడానికి అభ్యంతరం యేమిటి?

రాజరాజనరేంద్రుని తరవాత—ప్రతాపరుద్రుని తరవాత—కృష్ణదేవరాయని తరవాత—రఘునాథరాయని తరవాత, మన కవులకు, మన పంతులుగారు తప్ప, కథానాయకుడుగా స్వీకరించ తగ్గవారు మరెవ రున్నారూ?

*　　*　　*　　*

"పంతులుగారి గొప్పతనం మన మేమి గుర్తించగలిగామూ? వారికి మన మేమి పూజ చెయ్యగలిగామూ? వారిని మన మేవిధంగా సత్కరించగలిగామూ?"

ఇవాళ, ఇలాగ, ఆంధ్రు లంతా సిగ్గుపడుతున్నారు.

బాగానే వుంది.

ఇదే వారికి సత్కారం అంటున్నాను నేను.

ఏమంటే!

పంతులుగారే మన జాతి కళ్లు తెరిచారు. ఆదివరకి, జాతి జాతి అంతా నల్లమందు మింగినట్టు మైకం కమ్మి వుండినది. ఇప్పుడు మన మా దశ దాటేశాము. తప్పు గుర్తించడమూ, సిగ్గుపడడమూ మన కిప్పుడు చేత నయింది.

పంతులుగారి ఆత్మత్యాగం వల్లనే మన కీ యోగ్యత కలిగిం దని మనం గుర్తించగలిగాము.

ఇది వారిని తెలుసుకోవడం కాదూ? ఇది వారిని, పూజించడం కాదూ? ఇది వారిని సత్కరించడం కాదూ?

కలగవలసిందే యీ సిగ్గు.

మనకి మంచి సమయంలోనే కలిగింది యీసిగ్గు.

చూస్తూ వుండండి. ఈసిగ్గు, ముందుముందు, మన చేత, ఎంతెంత గొప్పగొప్ప పనులో చేయిస్తుంది.

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి



అచ్చులో నున్నది!
మంచి గ్లేజుకాగితము!
సొగసైన క్యాలికో బైండు!!

వస్తుగుణప్రకాశిక

సరస్వతీ పవర్ ప్రెస్ వారి
ప్రచురణము
రాజమండ్రి

పుస్తకములో వస్తుగుణప్రబోధముగల పేజీలు 1000 పైగా నుండును. వెల ప్రతి 1 కి 5—0—0

ఇది సమస్తద్రవ్యగుణములను అసందిగ్ధముగ తెలియజేయు అపూర్వగ్రంథరాజము. ఆంధ్రవైద్యలోకమునకు, వైద్యేతరులకును ఒక్కటే యుపయోగకర మగునటుల బ్రహ్మశ్రీ ఆయుర్వేదభూషణ భిషగ్వర పండిత వేటూరి వాసుదేవశాస్త్రి, ఏ. యం. ఏ. సి. గారిచే వ్రాయబడినది. ఇందు సందిగ్ధద్రవ్యములన్నియు నిర్ధారణచేయబడి ప్రచురింపబడినవి. నూతనపరిశోధితద్రవ్యములు చేర్పబడినవి. వస్తుప్రసంగమే గసవీర్యవిపాకప్రభావములను గుణములను విడదీసి వస్తుప్రాధాన్యము నిరూపింపబడినది.

వస్తుగుణప్రకాశిక మాదిరి పేజీ

మోదుగుచెట్టు :— పలాశ - కింశుక - యాజ్ఞిక—

Butea Frondosa.

పరిచయపదములు : యాజ్ఞికః, యజ్ఞప్రధానేంధనము. సమిద్వరః, ఇంధన శ్రేష్ఠకాష్ఠము. వక్రపుష్పః, వంకరగానుండు పూవు లుకలది. రక్తపుష్పః, ఎఱ్ఱని పూవులుగలది. త్రిపర్ణ, మూడాకులు గల తొడిమగలది. బీజస్నేహ, విత్తులయందు చమురుగలది. క్షారశ్రేష్ఠ, క్షారద్రవ్యములలో శ్రేష్ఠమైనది.

స్వరూపము : మోదుగ, అరణ్యక వృక్షము. ఆంధ్రారణ్యములలో విస్తారముగా గలదు. ఆకులు గుండ్రముగా నుండును. ఆకులు వంటరిచేరిక గలిగియుండును. ఆకులు విస్తరులనుకుట్టి భోజనపాత్రలుగా నుపయోగింతురు. కాయలు పొడవుగను వంకరగను, యుండును. కాయలలోని గింజలకే మోదుగుమాడయందురు. గింజ బల్లపరుపుగా బద్దవలె గుండ్రముగా నుండును. రంగు, యెఱుపు. పొట్టు తీసిన తెల్లగా నుండును. కాయలలోని గింజలసంఖ్యనుబట్టి రైతులు, భవిష్యత్కాలముయొక్క సుభిక్షదుర్భిక్షములను నిర్ణయింతురు. దీని కఱ్ఱలో నగ్నిగలదు. మధించిన నిప్పుపుట్టును. దీనిలో నాలుగురకములున్నట్లున్నది ; తెలుపు, యెఱుపు, నలుపు, పచ్చని పూలరంగుల భేదముచే రకము నెఱుంగునది. తెలుపు, యెఱుపులు తప్ప తక్కినవి దుర్లభములు.

గుణములు : ధన్వంతరినిఘంటువు : క్షారప్రధాన ద్రవ్యము. క్రిములను చంపును. సంగ్రాహి, దీపనకారి, సరిగుణముకలది. ప్లీహ, గుల్మ, గ్రహణీ, అర్శ (మూలవ్యాధి) వాతశ్లేష్మములను హరించును. పూవు, సుగంధి, మధురరసము గలది. (బీజము కారముగా నుండును. స్నిగ్ధగుణముగలది, వేడిచేయును. క్రిములను, శ్లేష్మమును హరించును.

రాజనిఘంటువు : ఇది వగరు రుచి గలది. వేడిచేయు స్వభావముగలది. క్రిమిదోషములను హరించును. గింజలు చిడుము, దద్దురులను, దురదలను హరించును. త్వగ్దోషములనెల్ల బోగొట్టును. పూవు వేడిచేయు స్వభావములు గలది. దురదలను, కుష్ఠమును బోగొట్టును.

భావప్రకాశిక : వగరు, కారము, చేదున గల రుచులు గలది. స్నిగ్ధగుణము గలది. మూలవ్యాధులను హరించును. విరిగిన యెముకలను అతుకును. క్రిమిహరము. గ్రహణులను కట్టును.

పుష్ప : వేడిచేయును. విపాకమున కారపురుచిగా మారును. కటు, తిక్త, కషాయరసములు గలది. వాతలము, కఫపిత్తములను హరించును. రక్తదోషమును బోగొట్టును. గ్రాహి, చల్లగా నుండును. దప్పిని, తాపమును హరించును. వాతరక్తకుష్ఠరోగములను హరించును. గింజలు లఘుగుణము గలవి. వేడిచేయును. మేహములను, మూలవ్యాధులను, క్రిములను, వాతకఫమును బోగొట్టును.

శోధలనిఘంటువు : కాండము రసాయనము. బీజము క్రిమిహరము. పుష్పము ఆంధ్యమును బోగొట్టును. మూలస్వరసము నేత్రరోగముల నడంచును.

ప్రయోగములు : తేలుకాటునకు :— మోదుగగింజను జిల్లేడుపాలతో నూరి, కాటుపై వేసిన విషము హరించును. (విషాధికారము. వంగసేన)

యోని గిట్టిపడుటకు :— మోదుగుమాడను, మేడిపండును, మంచి నూనెతో నూరి, యందు తేనెను కలిపి యోనియందు పూసిన యోని గిట్టిపడును. (యోని రోగాధికారము. వంగసేన)

పైత్యపు కండ్లకలకకు :— పలాశపుష్పరసమును నేత్రమున కంటి మిడిన పిత్తాభిష్యందములు హరించును. (వంగసేన)

రక్తపిత్తమునకు :— మోదుగపట్టను కషాయముపెట్టి చల్లారిన పిదప పంచదారను కలిపి సేవించిన రక్తపిత్తము హరించును. మరియు నిందు తేనెయును, నేయియును గూడ జేర్చవచ్చును. (చి. 2 వాగ్భటము)

మూలవ్యాధికి :— కాల్చిన మోదుగ బూడిదలో మాదుఫలములు నీళ్లు పోసి త్రికటుకములను కల్కము జేసివేసి, తయారుజేసిన ఘృతమును సేవించిన మూలము లూడిపడును. (అర్శ. చి. చక్రదత్త)

క్రిములకు :— మోదుగగింజల స్వరసమునుగాని, కల్కమునుగాని బియ్యపుకడుగుతో సేవించిన క్రిములు హరించును. (ఉ. 54 సుశ్రుత)

(సశేషము)

స ర స్వ తీ గ్రం థ మం డ లి

కంభంవారి సత్రముపేట ******* రాజమహేంద్రవరము

నవలలు—నవీనసభ్యతములగు నవలలు—ముద్దుముద్దుగూర్చు అచ్చుతో—ముద్దులొలుకు క్యాలికో బయిండుతో—రెండుమాసముల కొకొక్క నవల. నడుమ నడుమ చిన్నచిన్న అనువాదగ్రంథములు వెలువడుచుండును. చందాదారులకు ప్రవేశరుసుము రు 0_4_0 చందాదారులు ఒకేసారి రు 7_8_0 ను ముందుగా పంపినచో వరుసగా అన్నిపుస్తకములు అన్ రిజస్టర్డు పార్సిలుగా పంపుదుము.

ఇంతవరకు వెలువడిన గ్రంథములు

1 ప్రేమ[illegible]	1 8 0
3 [illegible]	1 8 0
1 లక్ష్మీప్రసాదము	1 8 0
హత్యారహస్యము	1 8 0
ఫౌస్టు (1 వ భాగము)	1 8 0
ఫౌస్టు (2 వ భాగము)	1 8 0
[illegible]	1 8 0
చిన్నకోడలు	1 8 0
రహస్యశోధనము	1 8 0
[illegible]	1 8 0
[illegible]	1 8 0
మొగలాయీదర్బారు 1 భా॥	1 8 0
[illegible]	1 8 0
[illegible]	1 8 0
[illegible]	1 8 0
26 జాగిలము	1 8 0
27 మొగలాయీదర్బారు 2 భా॥	1 8 0
28 సరస్వతి	1 8 0
29 ఆనందాభాయి	1 8 0
30 హత్యాన్వేషణము	1 8 0
31 మొగలాయీదర్బారు 3 భా॥	1 8 0
32 గంగ	1 8 0
33 మొగలాయీదర్బారు 4 భా॥	1 8 0
34 [illegible]	1 8 0
35 [illegible]	1 8 0
36 [illegible]	1 8 0
37 అంతఃపురము (1 వ భాగము)	1 8 0
38 అంతఃపురము (2 వ భాగము)	1 8 0
39 అగ్నిహోత్రము	1 8 0
40 ఛిన్నహస్తము (1 వ భాగము)	1 8 0
41 ఛిన్నహస్తము (2 వ భాగము)	1 8 0
42 కంకణరహస్యము	1 8 0
43 సంజీవి (1 వ భాగము)	1 8 0
44 సంజీవి (2 వ భాగము)	1 8 0
45 వ్రజరాణి	1 8 0
46 హత్యాభ్రమ	1 8 0
47 [illegible]	1 8 0
48 సేవాశ్రమము (1 వ భాగము)	1 8 0
49 సేవాశ్రమము (2 వ భాగము)	1 8 0
50 దాసీకన్య	1 8 0
51 స్త్రీసాహసము (ప్రథమభాగము)	1 8 0
52 స్త్రీసాహసము 2 వ భాగము	1 8 0
53 మేవారాణి	1 8 0
54 [illegible]	1 8 0
లీల	1 0 0

అ ను వా ద ము లు

మృత్యుసంగీతి	0 12 0
అభాగిని	0 12 0
[illegible]	0 12 0
[illegible]	1 0 0
కాంచనమాల	1 0 0
సీమంతిని	1 0 0
సుశీల	1 0 0
శశిరేఖ	1 0 0
యమునాబాయి	1 0 0
10 శ్యామల	1 0 0
11 కాంతంకథలు (చిన్నకథలు)	1 0 0
12 కాలసర్పి	1 0 0
13 భారతకథాసారం	1 0 0
14 కథాకల్పవల్లి (చిన్నకథలు)	1 0 0
15 అరక్షణీయ	1 0 0
16 మాధవి	1 0 0
17 లలిత	1 0 0
18 పెండ్లి[illegible]	1 0 0
19 కథావళి	1 0 0
20 నాలుగుకథలు	1 0 0
21 నీతిప్రబోధిక	1 0 0
22 ఆదర్శము (1 వ భాగము)	0 12 0
23 ఉదంకుడు	0 12 0
24 భేతాళకథలు	0 12 0
25 దయ్యాలు	0 12 0

నా ట క ము లు

మార్కండేయ	0 12 0
అహల్యాశాపవిమోచనము	0 12 0
మేవారుపతనము	1 0 0
వరమాల	1 0 0
5 షాజహాను	1 0 0
6 నూర్జహాను	1 0 0
7 దుర్గాదాసు	1 0 0
8 చంద్రగుప్త	1 0 0
9 దంపతులు	1 0 0
10 విజయవిజయం	1 0 0
11 భక్తకుచేల	1 0 0

 ఈ గ్రంథములు రాజమండ్రీలో కళాభివర్ధనీ పరిషత్తులోను దొరకును

[illegible]ఆంధ్ర వాఙ్మయం

[illegible] కృష్ణశాస్త్రిగారివి

1 [illegible] 0-8-0, 2 [illegible] 0.8.0, 3 గోద[illegible] 0.4.0, 4 [illegible] 0.8.0, 5 [illegible] 0.6.0, 6 [illegible] 0.2.0, 7 [illegible] 0-2-0, 8 [illegible] 0.4-0, 9 [illegible] 0-8-0, 10 [illegible] 0.8.0.

[illegible]శ్వరపురం [illegible]వారివి

శ్రీ[illegible] 1.8.0.

గ్రంథకర్త : [illegible].

కవితా సమితివారివి

1 [illegible] 1-0-0, 2 [illegible] 0.12.0, 3 ప్రభ 0.8.0 4 [illegible] 0.4.0.

[illegible] నరసింహశాస్త్రిగారివి

1 [illegible] 1.0.0, 2 [illegible] 0.4.0, 3 [illegible] 0-8-0, 4 [illegible] 1.0.0.

పురాణం సూరిశాస్త్రిగారివి

1 [illegible] 1-0-0, 2 [illegible] 1.0.0, 3 విమర్శక పారిజాతం 1-0-0, 4 ఆంధ్రనాటక సంస్కరణం 0.4.0.

ప్రకీర్ణకాలు

1 [illegible] 0.12.0, 2 గోల్కొండ[illegible] 2-0-0, 3 ఉచ్ఛలవిషాదం 0.12.0, 4 రెడ్డిరాజుల [illegible] 1-4-0, 5 సంఘోద్ధరణం 0.6.0, 6 [illegible] 0.2.0, 7 ప్రాచీనాంధ్ర [illegible] 1.0.0, 8 [illegible] 0.12.0, 9 [illegible] 0-12-0, 10 [illegible] 1-0-0, 11 [illegible] 1.0.0, 12 [illegible] 0.4-0, 13 ఆంధ్రమహా[illegible] 1-4-0, 14 Age of Mahabharatawar 1.0.0, 15 [illegible] 0.8.0, 16 [illegible] 0-8-0, 17 [illegible] 0.8.0, 18 ఆంధ్రకావ్యాలంకార [illegible] 1.4.0, 19 సచ్చిదానందం 1-0-0, 20 [illegible] 0.12.0, 21 [illegible] 0.12.0, 22 భాగవతావతరణం 0.8.0, 23 [illegible] 1-4-0, 24 చంద్రగుప్త 1-4-0, 25 [illegible] 1.0.0 26 [illegible] 1.8.0, 27 [illegible] 2-0-0, 28 [illegible] 0-8-0, 29 [illegible] 2.0.0, 30 [illegible] 0-10-0, 31 ఆంధ్ర[illegible] 0.8.0, 32 [illegible] 0.8-0, 33 [illegible] 1.8.0, 34 [illegible] 1.0.0, 35 కృష్ణరాయ[illegible] 1-0-0, 36 [illegible] 2.0.0, 37 [illegible] 0-10-0, 38 [illegible] 0.8.0, 39 [illegible] 1.0.0, 40 [illegible] 0-8-0, 41 [illegible] 0.8.0, 42 [illegible] 0-8-0, 43 [illegible] 0.8.0, 44 [illegible] 0.8.0, 45 [illegible] 0-2-0, [illegible] 0.4.0.

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారివి

1 రక్షాబంధనం 1.0.0, 2 [illegible] 0-8-0, 3 [illegible] 0.4.0, 4 [illegible] 0-2.0, 5 [illegible] 0.8-0 6 విజయనగరరాజుల కథలు 0.2.0, 7 [illegible] కథలు 0.8.0, 8 ఢిల్లీచక్రవర్తుల కథలు, 0.8.0, 9 గోల్కొండనవాబుల కథలు 0.1.0 10 ప్రబుద్ధాంధ్ర [illegible] 2-0-0.

[illegible] సీతారామయ్యగారివి

[illegible] చరిత్ర. 2-0-0

రాయప్రోలు సుబ్బారావుగారివి

1 [illegible] 1.0-0, 2 [illegible] 1.0.0

చిలుకూరి వీరభద్రరావుగారివి

1 ఆంధ్రులచరిత్ర 5వ భాగం 2.0.0, 2 శ్రీనాథ[illegible] 2.0.0 3 [illegible] 1.8-0, 4 తిమ్మరుసుమంత్రి 1-0-0.

గొబ్బూరి వేంకటానందరాఘవరావుగారివి

[illegible] 1.0.0

మారేపల్లి రామచంద్రశాస్త్రిగారివి

1 తెనుగు తోబుట్టువులు 0.8.0, [illegible] 0.8.0.

డాక్టరు గుళ్లపల్లి నారాయణమూర్తిగారివి

ఆరోగ్యశాస్త్రము 2.0.0

(ఇది ఆంధ్ర[illegible] ఏర్పరచిన పోటీపరీక్షలో [illegible] నిశ్చయించబడి గొప్ప బహుమతి పొందిన గ్రంథము)

R. V. R. జగపతివర్మగారివి

1 పిఠాపురసంస్థానచరిత్రము 1-0-0, 2 [illegible] 0-12-0, 3 [illegible] 0-10-0, 4 ఆంధ్రులకథలు 0.10.0, 5 ఆంధ్రదేశకథలు 0.12.0.

కృష్ణకౌండిన్యులవారివి

[illegible] 0-8-0

[illegible] కామేశ్వరరావుగారివి

1 [illegible] 5 అంకాల నాటకం 0.4.0.

2 [illegible] చిన్నకథలు 0.5.0

[illegible] నరసింహశాస్త్రిగారివి

1 ప్రతిబింబములు (చిన్నకథలసంపుటి) 0.12.0, 2 [illegible] (కవిత) 0.8-0.

మారేమండ రామారావుగారివి

1 [illegible] చరిత్ర 1.0.0, 2 భారతీయవిద్యాచరిత్ర 0.12.0.

ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రిగారివి

[illegible] 0-4-0.

[illegible], పింగళివార్లవి

[illegible] 0.8.0.

కలాభివర్ధనీ పరిషత్తు రాజమండ్రి

సౌందర్యం లేకపోతే బతుకెందుకూ?

ఇలాంటి సౌందర్యానికి పరిశుద్ధమైన రక్తం చాలా అవసరం



గంధర్వ్యకళ కొత్త రక్తం పెట్టి శరీరానికి పుష్టీ, బలమూ, తేజస్సూ కలిగిస్తుంది

స్త్రీలకు బింకమూ, పురుషులకు వీర్యవృద్ధీ కలిగిస్తుంది

మరచిపోవద్దు దాని పేరు

గంధర్వ్యకళ

షౌను 3—0—0

గంధర్వ ఫార్మసీ ఇన్నీసుపేట, రాజమండ్రి

రాజమహేంద్రవరము : శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామిగారియొక్క సరస్వతీ పవర్ ప్రెస్సునందు ముద్రితమై
శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే ప్రకటింపబడినది.